జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక :26 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 16 అక్టోబర్ 2025






## ప్రధాని పర్యటన కొత్త అవకాశాలకు ద్వారం

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం

సహచర మంత్రులతో సమీక్షించిన అచ్చన్నాయుడు

2లో..



## మావోయిస్టులకు వరుస దెబ్బలు

సిఎం ఫడ్నవీస్ ముందు లొంగిపోయిన మల్లోజుల

అదే బాటలో తక్కళ్లపల్లి వాసుదేవరావు

నేడు ఛత్తీస్ గడ్ సిఎంముందు లొంగిపోతారని ప్రచారం

సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది లొంగుబాటు

2లో..

# ప్రధాని పర్యటన విజయవంతం చేయాలి..



అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. ఈ పర్యటనపై ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. "డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలున్నాయి. ప్రధాని శ్రీశైలం, కర్నూలు పర్యటనలను విజయవంతం చేద్దాం. కేంద్రం సహకారంతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోంది. గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు మంగళవారం ఒప్పందం చేసుకున్నాం. ఈ హబ్ రావడంలో ప్రధాని, కేంద్ర మంత్రుల చొరవ ఉంది. గూగుల్ రావడానికి మంత్రి నారా లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు. అధికారంలోకి రాగానే గూగుల్ ప్రతినిధులను సంప్రదించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి. గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. వారి తప్పులను సరిచేయడానికే చాలా సమయం పట్టింది. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ కార్యక్రమాలను విజయవంతం చేశాం. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గొనే 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' విజయవంతం చేద్దాం. రాయలసీమకు పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నాం. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోలేదు. తిరుపతి, శ్రీశైలం, గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నాం.

## గూగుల్ అంటే ఎందుకంత కడుపుమంట

గూగుల్‌లో కొడితే జగన్ బండారం బయటకొస్తుంది

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి



2లో..




## అమరావతిలో 58 అడుగుల పొట్టిశ్రీరాములు విగ్రహం

**నమూనాలు పరిశీలించిన సిఎం చంద్రబాబు**



అమరావతి: బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం నమూనాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి త్యాగానికి ప్రతీకగా నామకరణం చేశారు. రాజధాని ప్రాంతంలోని శాఖమూరులో కేటాయించిన 6.8 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్, పొట్టిశ్రీరాములు స్మృతి వనాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఈ స్మృతి వనానికి గత నెల 3వ తేదీన మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. వచ్చే ఏడాది మార్చి 16న పొట్టి శ్రీరాములు 125వ జయంతి జరగబోతోంది. ఆ రోజు నాటికి ఈ స్మృతివనంలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో విగ్రహ డిజైన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ÷రిట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాచ్యూ ఆఫ్ సాక్రి÷ల్గ÷స్ గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దూండి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బుల్‌డోజర్‌ను అభివృద్ధికి వినియోగిస్తాం

**మంగళగిరిలో హిటాచి షోరూమ్ ప్రారంభించిన లోకేశ్**



అమరావతి: మంగళగిరిలో టాటా గ్రూప్‌కు చెందిన హిటాచి షోరూంను మంత్రి నారా లోకేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం బుల్డోజర్లను విధ్వంసానికి వినియోగిస్తే... ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి వాడుతోందన్నారు. బుల్డోజర్లతో విధ్వంసమే కాదు మంచి పనులు కూడా చేయవచ్చని చూపించే ప్రభుత్వం ఇది అని వెల్లడించారు. ప్రభుత్వంలో మంగళగిరి నియోజకవర్గం పని అంటే కాదనే వారు లేరన్నారు మంత్రి. ప్రజలు తనకిచ్చిన మెజారిటీతోనే ఎక్కడా లేని అభివృద్ధి పనులు మంగళగిరిలో జరుగుతున్నాయని తెలిపారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యువెల్లరీ పార్క్ అభివృద్ధిపై దృష్టి సారించామని చెప్పారు. టాటా హిటాచీతో పాటు ఇతర అనుబంధ సంస్థలను లక్ష్మీ గ్రూప్ మంగళగిరిలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు. రాష్ట్రానికి ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పెట్టుబడులు వస్తున్నాయని తెలుగుదేశం సీనియర్ నేత కంభంపాటి రామ్మోహన్ రావు అన్నారు. యువతను ఆదుకునే దిశగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. ఎన్టీఆర్ ఇచ్చిన ప్రోత్సాహంతోనే లక్ష్మీ గ్రూప్ విస్తరించి 6 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని వెల్లడించారు. టాటాతో పాటు హుండాయ్ షో రూమ్‌లను లక్ష్మీ గ్రూప్ నిర్వహిస్తోందని కంభంపాటి రామ్మోహన్ పేర్కొన్నారు.



ఉదయం

# ప్రధాని పర్యటన కొత్త అవకాశాలకు ద్వారం




కర్నూలు: ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కొత్త అవకాశాల ద్వారమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల్లో ఉత్సాహం నింపి సభను చారిత్రాత్మకంగా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం అవుతుందని మంత్రిపేర్కొన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సహచర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి , కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష జరిపారు. వేదిక, భద్రత, పార్కింగ్, నీటి సదుపాయాలపై చర్చించారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. ప్రతి శాఖ అధికారులు, కూటమి నేతలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సభ విజయవంతం కోసం క్షేత్రస్థాయిలో సమర్థ ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. ప్రధాని మోదీ నేడు ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు రానున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో సుండిపెంట వెళ్లనున్నారు ప్రధాని. రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. ఉదయం 11.15 గంటలకు శ్రీశైలం ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను మోదీ దర్శించుకుంటారు. మధ్యాహ్నం 12.10 శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం సుండిపెంటకు చేరుకొని అక్కడ నుంచి హెలికాప్టర్ లో నేరుగా నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ హెలీప్యాడ్ కు వస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్

జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రధాన మంత్రి బహిరంగ సభ జరగనుంది. సాయంత్రం 4:05 గంటలకు కార్యక్రమం ముగించుకుని కర్నూలు ఎయిర్ పోర్ట్‌కు చేరుకుని అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

# మావోయిస్టులకు వరుస దెబ్బలు



నాగపూర్/హైదరాబాద్: ఏరివేత తప్పదు..లొంగిపోతే బతికిపోతారని కేంద్ర హోంమంత్రి హెచ్చరికల నేపథ్యంలో మావోయిస్టులు భారీగా లొంపోతున్నారు. లొంగిపోయిన వారు బతికిపోతే..లొంగని వారు తూటలకు బలవుతున్నారు. వచ్చే మార్చిలోగా మావోలను అంతం చేస్తామని, ఆపరేషన్ కగార్ చేపట్టి వందలాది మందిని మట్టుపెట్టారు. ఈ క్రమంలో కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఇదిలావుంటే మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మల్లోజుల బాటలో కీలక నేతలు నడిచేందుకు సిద్ధమయ్యారు. మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు రెడీ అయ్యారు. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ముందు ఆశన్న లొంగిపోనున్నారని సమాచారం. ఆయనతో పాటు మరో 70 మంది మావోయిస్టులు కూడా సీఎం ముందు జనజీవన స్రవంతిలో కలవనున్నారు. బుధవారం ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో 27 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రకటించారు. వీరిపై రూ.50లక్షల రివార్డు ఉంది. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో ఈ మేరకు మల్లోజులను పోలీసులు మీడియా ముందుకు తీసుకొచ్చారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఈ రెండు షాకులతో మావోస్టులు అల్లాడుతుంటే.. తాజాగా ఆశన్న లొంగిపోతున్నారనే వార్త.. వారికి మరో దెబ్బ తగినట్లే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత, దాదాపు రెండో స్థానంలో చలామణి అవుతున్న మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి బుధవారం ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట అధికారికంగా లొంగిపోయారు. సీఎం సమక్షంలో వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల, ఆయన బృందాన్ని సీఎం ఫడణవీస్ జన జీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. తీవ్ర ఒడిదొడుకులతో సాయుధ ఉద్యమం బలహీనపడుతోందన్న ప్రచారం నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి ఇది ఇబ్బందికర పరిణామంగా గమనించాలి. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల బహిరంగ లేఖలు రాస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్‌బ్యూరో నుంచి వైదొలిగారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడారు. మల్లోజులపై వందకు పైగా కేసులు ఉన్నాయి.మల్లోజుల సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు వేణుగోపాల్‌రావు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో ప్రవేశించారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ.6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు ప్రకటించారు. ఇదిలావుంటే ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్‌తో మావోయిస్టులు పెద్దఎత్తున లొంగిపోతున్నారు. సుక్మా జిల్లాలో బుధవారం ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ.50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు. మావోయిస్టు కంచుకోట బస్తర్‌లో సైతం గడ్చిరోలి తరహా భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు.

# గూగుల్ అంటే ఎందుకంత కడుపుమంట

నెల్లూరు: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గూగుల్ పై జగన్ మోహన్ రెడ్డి, ఆయన బ్యాచ్‌కు అంత కడుపు మంట ఎందుకని ఫైర్ అయ్యారు. విశాఖకు గూగుల్ రావడాన్ని వైసీపీ తప్ప అందరూ స్వాగతిస్తున్నారని చెప్పుకొచ్చారు. బుధవారం నెల్లూరులో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గూగుల్‌లో 6093 అని కొడితే జగన్ రెడ్డి జైలు జీవితం మొత్తం బయటకొస్తోందని సోమిరెడ్డి సెటైర్లు గుప్పించారు. గూగుల్ టేకవుట్ టెక్నాలజీ ద్వారా వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారిని సీబీఐ గుర్తించిందని తెలిపారు. జగన్ రెడ్డి అండ్ కో గుట్టు రట్టు చేసిందని గూగుల్‌పై కోపం పెంచుకొని ఉంటారని విమర్శించారు. రాజా ఆఫ్ కరప్షన్ అని కొట్టినా జగన్ చరిత్రనే గూగూల్ చూపిస్తోందని ఎద్దేవా చేశారు. తండ్రిని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోపిడీ చేసిన అవినీతి చరిత్ర బయటకు వస్తోందని.. అందుకునే గూగుల్ అంటేనే కడుపు మంటతో జగన్ అండ్ కో రగిలిపోతున్నారని దెప్పిపొడిచారు. రూ.1.33 లక్షల కోట్లతో గూగుల్ ఏపీకి రావడం చాలా గొప్ప విషయమని ఉద్ఘాటించారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. మంత్రి నారా లోకేష్ కృషితోనే కొత్త రాష్ట్రమైన ఏపీ ఈ ఘనతను సాధించిందని అభివర్ణించారు. గూగుల్ ఏపీలోకి అడుగు పెట్టడాన్ని వైసీపీ, జగన్ రెడ్డితో పాటు సాక్షి కూడా జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఏపీకి ప్రతిష్టాత్మకమైన సంస్థ వస్తుంటే సాక్షి మీడియాలో ఒక్క వార్త కూ?డా లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.



# పొదుపు పండుగ వేడుకలకు ప్రధాని రాక

**సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని మోదీ**

**భారీ బహిరంగ సభకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు**

**రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని**

**శ్రీశైల దివ్యక్షేత్రంలో మహాదేవుణ్ణి దర్శించుకోనున్న ప్రధాని మోదీ**

**ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ**

**వారం రోజుల నుంచి కర్నూలులో మకాం వేసిన మంత్రులు**

**కర్నూలు, నంద్యాల జిల్లాల్లో గురువారం ప్రధాని పర్యటన**

**అమరావతి, అక్టోబర్ 15:**

జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ధరల భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. జీఎస్టీ సంస్కరణల నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పండుగలా జరుపుతోంది. దసరా నుంచి దీపావళి వరకు సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ పేరుతో ఈ ప్రచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రజలపై సుమారు రూ. 8 వేల కోట్ల మేర భారం తగ్గుతుందని ఓ అంచనా. ఈ క్రమంలో ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొననున్నారు. అలాగే సభకు వచ్చే ముందు శ్రీశైలం దివ్యక్షేత్రానికి వెళ్లి జ్యోతిర్లింగ మూర్తి శివుణ్ణి, శక్తిపీఠంలో కొలువైన భ్రమరాంబిక దేవిని ప్రధాని మోదీ దర్శించుకుంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 2024 ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కూటమి నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఏపీలో ప్రధాని విశాఖ, అమరావతి ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాయలసీమ ప్రాంతంలో ప్రధాని పర్యటన జరగనుంది.

**జీఎస్టీ సంస్కరణలపై భారీ ప్రచారం... సభకు భారీ ఏర్పాట్లు**

జీఎస్టీ 2.0 నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ నుంచి భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ ప్రచారంలో భాగమైంది. మండల స్థాయి మొదలుకుని జిల్లా స్థాయి వరకు పెద్ద ఎత్తున జీఎస్టీ సంస్కరణలపై కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించారు. అలాగే వివిధ విద్యా సంస్థల్లో కూడా జీఎస్టీ సంస్కరణలపై రకరకాల పోటీలు నిర్వహించారు. వినియోగదారులకు జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా... కూటమికి చెందిన మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. యోగా డే సందర్భంగా ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రచారం చేపట్టిందో... ఇప్పుడు సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మండలాల వారీగా, జిల్లాల వారీగా జరుగుతున్న కార్యక్రమాల పర్యవేక్షణకు.. మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా ఓ డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని మరీ జీఎస్టీ సంస్కరణలపై ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కూటమికి చెందిన మూడు పార్టీలు చేపట్టాయి. ప్రస్తుతానికి 90 వేలకు పైగా ఈవెంట్లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిన క్రమంలో కర్నూలులో ప్రధాని హాజరు కానున్న భారీ బహిరంగ సభను అంతే సక్సెస్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసింది. వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది రాష్ట్ర ప్రభుత్వం. గత 15 రోజుల నుంచి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు నిరంతరం కర్నూలు సభను మానిటర్ చేస్తున్నారు. సభకు వచ్చే వారికి భోజన సౌకర్యం మొదలుకుని... పార్కింగ్, సభలో సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, తిరిగి వెళ్లేటప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా... అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచి భారీ ఎత్తున ప్రజలు ఈ సభకు వస్తారని అంచనా. లక్షలాది సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గ ఏర్పాట్లు, బందోబస్తు చేపట్టారు. సభకు వచ్చే వారికి ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే భారీ బందోబస్తు చేశారు. సుమారు 1800 మంది బలగాలతో ప్రధాని సభకు బందోబస్తు పెడుతున్నారు. ఇక ట్రాఫిక్ జాంలు కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు పెట్టారు.

**ముఖ్యమంత్రి మానిటరింగ్... మంత్రుల మకాం**

ఇక ప్రధాని పర్యటనను సూపర్ సక్సెస్ చేసేందుకు సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నారు. అలాగే జీఎస్టీ సంస్కరణలపై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రచారానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శ్రీశైల క్షేత్రాన్ని ప్రధాని సందర్శిస్తుండటంతో ఆ దేవాలయంలో ఏర్పాట్లను.. ప్రధాని దృష్టికి తీసుకురావాల్సిన అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఎప్పటికప్పుడు చర్చిస్తూనే ఉన్నారు. ఇక కర్నూలు జిల్లాలో మంత్రులు దాదాపు వారం రోజుల నుంచి మకాం వేశారు. సభ ఏర్పాట్లపై దగ్గరుండి పర్యవేక్షించారు. శాఖల వారీగా బాధ్యతలు పంచుకుంటూ.. సమిష్టిగా సభకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించుకుంటూ వారం రోజుల నుంచి కర్నూలులోనే ఉన్నారు మంత్రులు.

**రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధాని**

కర్నూలు, నంద్యాల జిల్లాలో ప్రధాని పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టనున్నారు. మొత్తంగా రూ. 13,429 కోట్ల మేర అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టనున్నారు. వీటిల్లో కొన్ని శంకుస్థాపనలు, కొన్ని ప్రారంభోత్సవాలు ఉండగా.. ఓ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు ప్రధాని. రూ. 9449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేస్తుండగా... రూ. 1704 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించనున్నారు. ఇక రూ. 2276 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల వివరాలివి:

విద్యుత్ ట్రాన్సమిషన్ వ్యవస్థకు శంకుస్థాపన రూ. 2886 కోట్లు ఓర్వకల్లు–కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ శంకుస్థాపన – రూ. 4922 కోట్లుకొత్త వలస – విజయనగరం మధ్య 4వ లైన్ శంకుస్థాపన – రూ. 493 కోట్లుపెందుర్తి – సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ %–% శంకుస్థాపన – రూ. 184 కోట్లుసబ్బవరం–షీలానగర్ జాతీయ రహదారి –శంకుస్థాపన – రూ. 964 కోట్లురేణిగుంట – కడప – మదనపల్లె రోడ్డు ప్రారంభం – రూ. 82 కోట్లుకడప నెల్లూరు – చునియంపల్లి రోడ్డు ప్రారంభం రూ. 286 కోట్లుకనిగిరి బైపాస్ రోడ్ ప్రారంభం – రూ. 70 కోట్లుగుడివాడ–నూజెండ్ల వద్ద 4–లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రారంభం %–% రూ. 98 కోట్లుకల్యాణదుర్గం – రాయదుర్గం – మొలకలమూరు రోడ్డు ప్రారంభం రూ. 13 కోట్లుపీలేరు నుండి కలసూర్ సెక్షన్ వరకు నాలుగు లేన్ల రోడ్ ప్రారంభం – రూ. 593 కోట్లునిమ్మకూరులోని %దీజూ%లో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ ప్రారంభం – రూ. 362 కోట్లుచిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ ప్రారంభం రూ. 200 కోట్లుకొత్తవలస కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులను జాతికి అంకితం %–% రూ. 546 కోట్లుశ్రీకాకుళం– అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ జాతికి అంకితం – రూ. 1730 కోట్లు

## ప్రధాని పర్యటన ఇలా..:

ఢిల్లీ నుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు ప్రధాని చేరుకుని అక్కడి నుంచి శ్రీశైల దేవస్థానానికి చేరుకుంటారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం ప్రధానమంత్రి మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో కర్నూలు సభకు చేరుకుని సభలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని హెలీకాప్టర్ ద్వారా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుని.. ఢిల్లీకి తిరుగుపయనం అవుతారు.

# అఫ్ఘాన్‌కు స్నేహహస్తంలో దౌత్యనీతి

ప్రపంచం చాలా విస్తృతం అయిన ప్రాంతం. ఎవరితో అయినా మంచిగా ఉండడమే అవసరం. దౌత్యనీతి కూడా అంతే. ఫలానా వారి కూటమిలో ఉన్నాం కనుక ఇతరులతో సంబంధ బాధవ్యాలు వద్దనుకునే రోజులు కావివి. ఎవరితో అయినా అంటే పొరుగుదేశాలతో సత్సంబంధాలు నెరపాల్సిందే. అఫ్గనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఆ దేశ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీ ఇటీవల భారత్ రావడం, ఆ దేశం కూడా సత్సంబంధాలు కోరుకోవడానికి సూచికగా చూడాలి. మనం ఇరుగుపొరుగుతో మంచిగా ఉండాలని చూడడంలో తప్పులేదు. పాక్‌తో కూడా స్నేహహస్తం చాచినా అందిపుచ్చుకోలేని దౌర్భాగ్యం పాక్ పాలకులది. వారు భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న క్రమంలో ఇటీవల ఆపరేషన్ సిందూర్ తో గట్టిగా బుద్ది చెప్పాం. అయినా దాని గుణం మారడం లేదు. ముఖ్యంగా తాలిబన్లకు పాక్‌తో గొడవులు ఉన్నాయి. మనతో ఎలాంటి గొడవు లేవు. ఈ క్రమంలో మనతో బంధం పటిష్టం చేసుకోవాలని, మన సాయం పొందాలని అఫ్గనిస్తాన్ కోరుకుంటోంది. దీనిని అంగీకరించడం ద్వారా పాక్‌కు చెక్ పెట్టే అవకాశం వచ్చింది. అఫ్గాన్‌తో స్నేహం వల్ల ప్రయోజనాలే తప్ప నష్టం లేదని విదేశాంగ నిపుణులు కూడా చెబుతు న్నారు. ఇదో రకంగా వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. అలాగే చైనా, అమెరికాలకు చెక్ పెట్టే అవకాశం కూడా ఉంది. నిజానికి ఏ దేశ దౌత్య నీతి అయినా దాని సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. అన్ని దేశాలూ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటాయి. రష్యాతో చమురు బేరంపై అమెరికా కక్షకట్టినా మనం పెద్దగా పట్టించుకోలేదు. సుంకాలు విధించినా మనం బెదరలేదు. ఇప్పుడు అమెరికాకు మెల్లగా తెలిసి వస్తోంది. భారత్ పవర్ ఏమిటో ట్రంప్ రుచి చూస్తున్నారు. ఈ క్రమంలో తాలిబాన్లతో చిగురిస్తున్న భారత మైత్రి కూడా అంతే. మనతో స్నేహం కోసం వచ్చిన వారిని కాదనలేం. అలాగే తాలిబన్ ప్రభుత్వాన్ని ఇప్పటికీ గుర్తించలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఇదొక ఆసక్తికరమైన పరిణామంగానే చూడాలి. దీనిని కొందరు రాజకీయం చేస్తూ...తాలిబన్లతో జతకట్టడమేంటని విమర్శలు చేస్తున్నారు. ఇది వారి సంకుచిత ఆలోచనలను సూచిస్తుంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇలా వ్యవహరించడమేంటని దేశంలోని కొందరికి సహజంగా అశ్చర్యం కలిగించవచ్చు. కానీ విదేశాంగ విధానంలో ఇదో గొప్ప ముందడుగుగా చూడాలి. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబాన్లకు పాలానుభవం తక్కువ. మతఛాందసమే వారి ఎజెండా. అయితే దేశంలో ఇది సాగినా ప్రపంచంలో సాగదు. అందుకే వారు కూడా చెలిమి కోసం పరితపిస్తున్నారు. ఈ కారణంగానే వారు పాక్‌తో వైరం కారణంగా భారత్‌కు చేరువవుతున్నారు. అఫ్ఘానిస్తాన్ తాలిబాన్ల ప్రభుత్వాన్ని రష్యా మినహా భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఏవీ ఇప్పటి వరకు గుర్తించలేదు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీని మోదీ సర్కారు స్వాగతించడం మారుతోన్న దౌత్య సమీకరణాలకు సంకేతంగా చూడాలి. తాలిబాన్లు అనేవారిని సోవియట్ రష్యయాకు వ్యతిరేకంగా పాక్,అ అమెరికా, ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలు పెంచి పోషించాయి. అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ సేనలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలన్నీ కలిసికట్టుగా పాక్ సహకారంతో తాలిబాన్లను రూపొందించారు. వీరంతా తిరుగుబాటు చేసి ఆనాటి దేశ అధ్యక్షుడు నజీబుల్లాను పదవీచ్యుతిడిని చేసి ఉరితీసి చంపారు. తాలిబాన్లకు వ్యతిరేకంగా పోరాడిన అహ్మద్ షా మసూద్‌కు భారత్ అన్ని విధాలుగా సహాయమందించింది. తాలిబాన్ల మొదటి ప్రభుత్వం 1996–2001లో అఫ్ఘానిస్తాన్‌లో పాకిస్థాన్‌కు ఆడింది ఆటగా సాగింది. ఆ తర్వాత అమెరికా, నాటో దేశాల చేతుల్లో కీలు బొమ్మలు అయిన పాలకులు 2021 వరకు అఫ్ఘానిస్తాన్‌ను పరిపాలించినా తాలిబాన్లను నిర్మూలించలేకపోయారు. అమెరికా నిష్క్రమణ అనంతరం 2021లో అఫ్ఘానిస్తాన్‌లో మళ్లీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబాన్లు ఈ సారి పాక్ పాలకుల కనుసన్నలలో కాకుండా స్వతంత్రంగా బాహ్య ప్రపంచం వైపు చూడడం మొదలుపెట్టారు. పాకిస్థాన్‌తో విబేధిస్తూ తమ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్య మివ్వడం ప్రారంభించారు. దీనికితోడు వారి సరిహద్దు సమస్య తీవ్రంగా ఉంది.

ఫక్తూన్ ప్రాంతం తమదని వారు బ్రిటిష్ కాలం నుంచే పోరాడుతున్నారు. ఓ రకంగా బ్రిటిష్ గీసిన సరిహద్దును అఫ్గాన్లు ఎప్పుడూ సమర్థించడం లేదు. అంగీకరించడం లేదు. దాయాది

దేశానికి ఊపిరాడనివ్వకుండా చేస్తోన్న తాలిబాన్లతో భారత్ వ్యూహాత్మక స్నేహం మన దేశ ప్రయోజనాలు లక్ష్యంగా ఉన్ననడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్‌కు చెప్పుకోదగ్గ ఈ దౌత్య విజయం డోనాల్డ్ ట్రంప్ చేసిన గాయాల తర్వాత ఒక ఉపశమనంగా చూడాలి. గతంలో పాకిస్థాన్ చెప్పినట్లుగా తాలిబాన్ల అధినాయకుడు ముల్లా ఉమర్ నడువగా ఇప్పుడు అతని కుమారుడు, ప్రస్తుత రక్షణమంత్రి ముల్లా యాఖూబ్ మాత్రం భిన్నంగా నడుచుకుంటున్నాడు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కావడం పాకిస్తాన్‌ను కలవరపరిచిందనే చెప్పాలి. ఓవైపు అంతర్గత దాడులు, వేర్పాటు వాదలు విజృంభణ వంటి సమస్యలు ఎదుర్కొంటున్న పాక్ ఈ పరిణామాన్ని ఊహించలేదు.



## ప్రధానమంత్రి సూపర్ జీఎస్టీ బహిరంగ సభ కార్యక్రమ మీడియా ఏర్పాట్లను పరిశీలించిన సమాచార శాఖ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్

,కర్నూలు జిల్లా

గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 16వ తేదీన ఒకరోజు కర్నూలు పర్యటనలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం సమాచార శాఖ డైరెక్టర్ కే ఎస్ విశ్వనాథన్ మీడియా ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా ఆయన మీడియా వారికి ఏర్పాటు చేసిన భోజన వసతి ప్రాంతాన్ని పరిశీలించారు. సమయానికి మీడియా వారికి లంచ్ అందజేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మీడియా వారికి త్రాగునీరు స్నాక్స్ వంటి మౌలిక వసతులు కల్పనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. మీడియా గ్యాలరీలో మీడియా పాత్రికేయులు మినహా ఎవరిని అనుమతించకూడదని తెలిపారు. మీడియా సీటింగ్ అరేంజ్మెంట్ ఏర్పాట్లలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాత్రికేయులు మీడియా గ్యాలరీకి చేరుకోవడానికి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, విఐపి గ్యాలరీలను పరిశీలించారు. అనంతరం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చే దారిని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ముఖ్యంగా పీఏ సౌండ్ సిస్టం సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులు సర్దిపై చేయాలన్నారు. అనంతరం ప్రొడక్షన్ రూమ్ ఆడియో వీడియో మిక్సింగ్ రూమును పరిశీలించి ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం మెయిన్ డయాస్ స్టేజి, బారికేట్స్ లను పరిశీలించారు. అలాగే కార్యక్రమంలో ప్లే చేసే జీఎస్టీ థీమ్ సాంగ్‌తదితర పాటలను సంబంధిత టీం ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎల్సిడి స్క్రీన్ ల వద్ద సౌండ్ స్పీకర్ల వద్ద ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా మానిటరింగ్ చేయాలన్నారు. అనంతరం గౌరవ గవర్నర్, గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉప ముఖ్యమంత్రి బస చేసే గ్రీన్ రూమ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జోన్- 4 ఆర్ జె డి మహబూబ్ బాషా, సమాచార శాఖ డిడి జయమ్మ, జూన్ 1,2 ఆర్.ఐ ఈ సివి కృష్ణారెడ్డి, జూన్ 3, 4 శ్రీధర్ రెడ్డి, అనంతపురం డిఐపిఆర్ఓ బాలకొండయ్య, తిరుపతి డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఏ ఈ ఐ ఇ లు, డివిజనల్ పిఆర్వోలు, సమాచార శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్



రేపు 16 న కర్నూల్‌లో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ పర్యటనలో భాగంగా పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి, గౌరు వెంకట రెడ్డి దంపతుల నివాసానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రులు అనగాని సత్య ప్రసాద్ గారు,గొట్టిపాటి రవి కుమార్ గారు,పొంగూరు నారాయణ గారు,పలు ఎమ్మెల్యే లు, రాష్ట తెలుగు యువత అధ్యక్షుడు చింతకాయల రవి గారు ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షులు టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి గారి పర్యటన ఏర్పాట్లపై చర్చించుకోవడం జరిగింది.

## బహిరంగ సభ పర్యటన



ఈ నెల 16 న కర్నూల్‌లో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ పర్యటనలో భాగంగా పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి, గౌరు వెంకట రెడ్డి దంపతుల నివాసానికి విచ్చేసిన రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత గారు, స్త్రీ శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్య రాణి గారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షులు టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి గారి పర్యటన ఏర్పాట్లపై చర్చించుకోవడం జరిగింది.

## మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

అమరావతి: ప్రధాని మోడీ ఒకరోజు పర్యటనను విజయవంతం చేయాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. ఏపీలో గురువారం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో సీఎం మాట్లాడారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరు తోందని అన్నారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు సీఎం. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తుచేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందన్నారు. గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు.

# ఒక్క యాప్ ఉంటే చాలు పండగే..

విజయవాడ: ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సరికొత్త అస్త్రాన్ని సిద్ధం చేసింది! నగరంలో ట్రాఫిక్ రద్దీ వివరాలు తెలుసుకునేం దుకు, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించేందుకు వీలుగా ఏఐ ఆధారిత యాప్‌ను రూపొందించారు. వర్ష సూచనలు, రైలు, బస్సు వివరాలతో పాటు ఈ-చలానాలు కూడా చెల్లించవచ్చు. ఇంతకీ ఈ యాప్ ఎలా పనిచేస్తుంది? ప్రజలకు ఇది ఏ విధంగా ఉపయోగపడుతుంది, వేచి చూడాల్సిందే!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. రాష్ట్ర రాజధాని అమరావతి పరిదిలోకి వచ్చే విజయవాడ నగరంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా కీలక ముందడుగు వేశారు. విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు ఒక కొత్త యాప్‌ను తయారు చేయిస్తున్నారు. ఇది ఆధారితమైనది.. త్వరలో డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా దీనిని ప్రారంభిస్తారు. ఈ యాప్ ట్రాఫిక్ జామ్ సమస్యకు చెక్ పెట్టొచ్చంటున్నారు.

పోలీసులు వాడుతున్న 'అస్త్రం' అనే ఏఐ టూల్ ఇకపై ప్రజలకు కూడా అందుబాటులోకి రానుంది. గతేడాది దసరా నుంచి పోలీసులు దీన్ని ఉపయోగించనున్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి టెలిగ్రామ్ ద్వారా సమాచారం పంపుతున్నారు.. ఇది బాగా పనిచేయడంతో ప్రజలకు కూడా ఈ సేవలు అందించాలని నిర్ణయించారు. దీని ద్వారా ట్రాఫిక్ రద్దీ గురించి సీఐలు, ఎస్సైలకు తెలుస్తుంది. ఆ సమాచారంతో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తున్నారు. ఈ టూల్ బాగా పనిచేయ డంతో ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. త్వరలోనే ఇది యాప్ రూపంలో ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఇది ట్రాఫిక్ రద్దీ గురించి హెచ్చరిస్తుంది. ఈ యాప్‌లో నగర మ్యాప్‌ను జత చేస్తారు. దీని ద్వారా అన్ని రూట్లలో ట్రాఫిక్ ఎలా ఉందో తెలుసుకోవచ్చు. ఒకవేళ 300 మీటర్ల వరకు వాహనాలు ఆగిపోతే, ట్రాఫిక్ మధ్యస్తంగా ఉందని చూపిస్తుంది. 300 నుంచి 500 మీటర్ల వరకు ఆగిపోతే, ట్రాఫిక్ ఎక్కువగా ఉందని చూపిస్తుంది. ట్రాఫిక్ అంతకంటే ఎక్కువ దూరం ఆగిపోతే మళ్లీ అలర్ట్ వస్తుంది. మొబైల్‌లో జీపీఎస్ ఆన్ చేసుకుంటే ట్రాఫిక్ వివరాలు తెలుసుకోవచ్చు. రద్దీగా ఉంటే ప్రత్యామ్నాయ మార్గాలను కూడా చూపిస్తుంది. వర్షం పడి రోడ్లపై నీరు నిలిస్తే ఆ సమాచారం కూడా తెలుసుకోవచ్చు. ప్రభుత్వ కార్యక్రమాల వల్ల ట్రాఫిక్ మళ్లింపులు ఉంటే, గ్రీన్ ఛానల్ ఉన్న వీవీఐపీల వాహనాలు వెళ్తున్నప్పుడు నోటిఫికేషన్లు వస్తాయి.



'మనం ఎక్కడ ఉన్నాం, ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఎలా ఉంది, . ఒకవేళ ట్రాఫిక్ ఎక్కువగా ఉంటే వేరే దారిలో ఎలా వెళ్లాలి' అని కూడా సూచిస్తుంది. ఈ కొత్త యాప్ ద్వారా రైళ్లు, బస్సుల వివరాలు తెలుసుకోవచ్చు. వాతావరణ సమాచారం కూడా తెలుసుకోవచ్చు. అంతేకాదు, ఈ-చలానాలు కూడా చెల్లించవచ్చు.. వాహనం నంబర్ ఎంటర్ చేస్తే పేమెంట్ గేట్‌వేకు వెళ్లేలా దీనిని తయారు చేశారు. వీటితో పాటుగా వర్షం పడే అవకాశం, ఉష్ణోగ్రత, గాలిలో తేమ వంటి వివరాలు ప్రతి గంటకు అప్‌డేట్ అవుతాయి. మొత్తం మీద ట్రాఫిక్ కంట్రోల్ సహా వాతావరణ హెచ్చరికలు.. ఇలా ఈ యాప్ ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయంటున్నారు.

# డ్వాక్రా మహిళలకు శుభవార్త.. ఒక్కొక్కరికి రూ.12వేలు...

ఆంధ్రప్రదేశ్: మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ మహిళలకు శుభవార్త తెలిపారు. 'స్త్రీ శక్తి' పథకం విజయవంతంగా కొనసాగుతోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తు చేశారు. ర్యాపిడోతో కలిసి వెయ్యి మందికి పైగా మహిళా డ్రైవర్లకు ఉద్యోగాలు కల్పించడం సంతోషంగా ఉందని, మహిళలు ఈవీ వాహనాలు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం రాయితీ ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. రవాణా అనేది కేవలం ప్రయాణమే కాదని, ఇది ఒక అవకాశమని ఆయన అన్నారు.



ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు మంత్రి నారా లోకేష్ మరో తీపికబురు చెప్పారు. 'స్త్రీ శక్తి' పథకం విజయవంతమైందని.. ఈ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ర్యాపిడోతో కలిసి వెయ్యి మందికి పైగా మహిళా డ్రైవర్లకు ఉద్యోగాలు కల్పించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు ఈవీ వాహనాలు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం రాయితీ ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. రవాణా అంటే కేవలం ప్రయాణం మాత్రమే కాదు.. ఇది అవకాశం అన్నారు. మంత్రి ఇది మంచి ప్రభుత్వం అంటూ విజయవాడకు చెందిన మహిళ ర్యాపిడో బైక్ నడుపుతున్న వీడియోను ఆమె సక్సెస్ స్టోరీగా లోకేష్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

'ఆమె స్వాతంత్ర్యం గురించి కలలు కనేది.. ఇప్పుడు ఆ దిశగా ప్రయాణిస్తోంది. మన SthreeShakti ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతం అయింది. ఇప్పుడు Rapido Bikeతో కలిసి ఒక ప్రకటన చేస్తున్నాము. 1000 మందికి పైగా ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు డ్రైవర్లుగా మారారు. ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు EV కొనుగోలు కోసం బైక్ లోన్లు తీసుకుంటున్నారు. వాళ్ళు గర్వంగా సంపాదిస్తున్నారు. mobility అనేది ప్రయాణం మాత్రమే కాదు.. ఇది అవకాశం, గౌరవం, ఆశ అంటున్నారు. ఇది మహిళలకు ఒక గొప్ప అవకాశం' అన్నారు మంత్రి లోకేష్.

విజయవాడ కేదారేశ్వరపేటకు చెందిన భవాని ర్యాపిడో డ్రైవర్‌గా ఉపాధి పొందుతున్నారు. ఆమె డ్వాక్రా రుణం తీసుకుని స్కూటీ కొనుగోలు చేశారు.. ర్యాపిడో నడుపుతూ ఆమె తన కుటుంబాన్ని పోషిస్తున్నారు. తన భర్త ఉద్యోగం చేయలేని పరిస్థితుల్లో ఉన్నారని.. అయినా కానీ తాను కష్టాలకు కుంగిపోకుండా ర్యాపిడో ద్వారా కుటుంబానికి అండగా నిలిచానన్నారు. ర్యాపిడో ద్వారా ప్రతి నెలా సంపాదిస్తున్న డబ్బులుతో తన కుటుంబ అవసరాలు తీరుతున్నాయన్నారు. తన పిల్లల్ని చదివించుకుంటున్నట్లు తెలిపారు. వాస్తవానికి స్కూటీ విలువ రూ.లక్షా20వేలని.. కానీ ప్రభుత్వం రూ.12 రాయితీ కల్పిస్తోందన్నారు. మిగిలిన డబ్బుల్ని కూడా బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నారని తెలిపారు. అయితే తనకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళల్లో డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారికి ఈ ఎలక్ట్రిక్ వాహనాలు ఇస్తోంది. బైక్, స్కూటీ లేదా ఆటో డ్వాక్రా గ్రూప్ ద్వారా తీసుకుంటే సబ్సిడీ కూడా ఇస్తారు. అంతేకాదు, వాహనం కొనడానికి బ్యాంకు రుణం కూడా ఇప్పిస్తారు. ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చు. స్కూటీ లేదా బైక్ కొంటే రూ.12 వేలు సబ్సిడీ వస్తుంది.. ఆటో కొంటే రూ.30 వేలు సబ్సిడీ ఇస్తారు. ఈ వాహనాలు కొనుగోలు చేయడానికి బ్యాంకు ద్వారా రుణం కూడా ఇప్పిస్తారు. మరింత సమాచారం కోసం ఆయా జిల్లాలోని మెప్మా అధికారులను కలవండి. చాలా నగరాల్లో మహిళలు ఈ పథకం ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఈ డబ్బుతో ఇల్లు గడుపుకోవడానికి, పిల్లలను చదివించడానికి ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

# తొలి ప్రయత్నంలో ప్రభుత్వ టీచర్ ఉద్యోగం..

**2017లో మామిడికుదురు జెడ్పీ హైస్కూల్‌లో ఉన్న సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఇంటర్ పూర్తి చేశారు. అనంతరం భీమిలిలోని కాలేజీలో డీఎడ్ పూర్తిచేశారు. ఆ తర్వాత డీఎస్సీపై ఫోకస్ పెట్టారు షంషుద్దీన్.. పగలు తాపీపని చేసుకుంటూ.. రాత్రి సమయంలో, విరామ సమయంలో చదువుకున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ రాగానే మరింత ఫోకస్ పెట్టారు.. అయితే తొలి ప్రయత్నంలోనే షంషుద్దీన్ కల నెరవేరింది.**

కోనసీమ: జిల్లాకు చెందిన మహ్మద్ షంషుద్దీన్ పేదరికాన్ని జయించి టీచర్ ఉద్యోగం సాధించారు. తండ్రి లేని షంషుద్దీన్ కుటుంబ పోషణ కోసం తాపీ పని చేస్తూనే రాత్రిపూట చదువుకున్నారు. డీఎస్సీలో 87.7087 మార్కులు సాధించి బీసీ(ఈ) కేటగిరీలో మొదటి ర్యాంకు సాధించారు. తొలి ప్రయత్నంలోనే ఉపాధ్యాయుడిగా ఎంపికైన షంషుద్దీన్ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. అతని కష్టానికి ఫలితం దక్కిందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జీవితంలో ఓ లక్ష్యం ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా ఎదుర్కొని విజయం సాధించొచ్చని నిరూపించారు ఓ యువకుడు. జీవితంలో ఆటుపోట్లను తట్టుకుని గెలుపును అందుకున్నారు. పగలు తాపీ పని చేసుకుంటూ రాత్రి చదువుకుని.. టీచర్ ఉద్యోగం సంపాదించారు. ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ నియామకాలకు సంబంధించి మెరిట్ జాబితా విడుదలుకాగా.. పేద కుటుంబం నుంచి కష్టాలను దాటుకుని తొలి ప్రయత్నంలోనే ఉపాధ్యాయుడు కాబోతున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లామామిడికుదురు మండలం మగటపల్లికి చెందిన మహ్మద్ షంషుద్దీన్ తాపీపని చేస్తూనే ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ప్రయత్నించారు. ఎస్జీటీ తెలుగు ఉపాధ్యాయుడిగా 87.7087 మార్కులతో జిల్లాలో 46వ ర్యాంకు, బీసీ(ఈ)లో మొదటి ర్యాంకు సాధించారు.

తండ్రి ఖాసిం షంషుద్దీన్ చిన్నతనంలోనే చనిపోయారు.. కష్టపడి చదివి పదో తరగతిలో 529 మార్కులు సాధించారు. పాపం పేదరికం కారణంగా చదువును ఆపేయాల్సిన పరిస్థితి వచ్చింది.. షంషుద్దీన్ సోదరులు షాబుద్దీన్, నసీరుద్దీన్‌తో కలిసి తాపీ పని చేసుకున్నారు. ముగ్గురు కలిసి తాపీ పనికి వెళితే కానీ పూట గడవని పరిస్థితి.. కానీ షంషుద్దీన్‌కు మాత్రం బాగా చదువుకోవాలని ఆశ. అయితే ఈ విషయం తెలుసుకున్న తల్లి వలీజాన్.. సోదరులు షాబుద్దీన్, నసీరుద్దీన్ షంషుద్దీన్‌ను ప్రోత్సహించారు.

తల్లి, సోదరులు ఇచ్చిన స్ఫూర్తితో షంషుద్దీన్ ఆరేళ్ల విరామం తర్వాత తొలి అడుగు వేశారు. చదువుకోవాలని నిర్ణయం తీసుకుని.. 2017లో మామిడికుదురు జెడ్పీ హైస్కూల్‌లో ఉన్న సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఇంటర్ పూర్తి చేశారు. అనంతరం భీమిలిలోని కాలేజీలో డీఎడ్ పూర్తిచేశారు. ఆ తర్వాత డీఎస్సీపై ఫోకస్ పెట్టారు షంషుద్దీన్.. పగలు తాపీపని చేసుకుంటూ.. రాత్రి సమయంలో, విరామ సమయంలో చదువుకున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ రాగానే మరింత ఫోకస్ పెట్టారు.. అయితే తొలి ప్రయత్నంలోనే షంషుద్దీన్ కల నెరవేరింది. ఎన్ని కష్టాలు ఎదురైనా సరే చదువుపై ఫోకస్ పెట్టి తాపీ పనులు చేసుకుంటూ ఉపాధ్యాయుడిగా కొలువు సాధించిన షంషుద్దీన్ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. ఆయన్ను అందరూ అభినందిస్తున్నారు.

# ఏపీలో ప్రధాని మోదీ శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేయనున్న ప్రాజెక్టులు: ఇవే

నేడు కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన

ఏపీ, ఉదయం న్యూస్



వివరాలు వెల్లడించిన పీఎంవో రూ.13,430 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్న ప్రధాని మోదీ.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పలు అభివృద్ధి కానుకలు అందించనున్నారు.

రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామిక, రహదారి, రైల్వే రంగాల అభివృద్ధికి ఊతమిచ్చే పలు ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి నేడు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి పర్యటన వివరాలను పీఎంవో అధికారికంగా ప్రకటించింది.రూ.13,430 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు: కర్నూలు జిల్లా పర్యటనలో ప్రధానమంత్రి మోదీ సుమారు రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల ప్రాజెక్టులు ఉండగా, ఇవి రాష్ట్రాభివృద్ధికి కీలక మలుపుగా నిలుస్తాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.కర్నూలు-3 పూలింగ్ స్టేషన్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్- రూ.2,880 కోట్లు.కర్నూలు జిల్లా అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, రూ.2,880 కోట్ల వ్యయంతో కర్నూలు-3 పూలింగ్ స్టేషన్ అనుసంధాన ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ నిర్మాణానికి ప్రధాన మంత్రి మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు రాయలసీమలో విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పెంచుతుంది.పారిశ్రామిక కారిడార్లు రూ.4,920 కోట్లు.ప్రధానమంత్రి మోదీ ఓర్వకల్, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి పనులకు, అలాగే పాపాఘ్ని నదిపై వంతెనకు, ఎస్. గుండ్లపల్లి-కనిగిరి బైపాస్ రహదారికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులను %చీ×జణ×ు% మరియు %ూ్రా××జ% సంయుక్తంగా అమలు చేస్తాయి.ఈ రెండు కారిడార్లు పూర్తయితే సుమారు రూ.21,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించనున్నాయి. అంతేకాకుండా లక్ష మందికి పైగా ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉంది. రాయలసీమ పారిశ్రామిక వృద్ధికి ఇది కీలక దశగా నిలుస్తుంది.రోడ్ల అభివృద్ధి ప్రాజెక్టులు:సబ్బవరం-షీలానగర్ గ్రీన్ ఫీల్డ్ రహదారి: రూ.960 కోట్ల వ్యయంతో నిర్మాణం ప్రారంభం.పీలేరు-కాలూరు నాలుగు లేన్ల విస్తరణ: రూ.1,140 కోట్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన.గుడివాడ-నుజెళ్ల రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి కూడా శ్రీకారం.రైల్వే ప్రాజెక్టులు, రోడ్డు ప్రారంభోత్సవాలు.కొత్తవలస-విజయనగరం నాలుగో లైన్ రహదారి రూ.1,200 కోట్లు, ప్రారంభోత్సవం.పేందుర్తి- సింహాచలం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ప్రారంభం.కొత్తవలస- బొద్దవార, శిమిలిగుడ-గోరాపూర్ రైల్వే సెక్షన్లు జాతికి అంకితం.గెయిల్ గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం.శివాజీ స్ఫూర్తి కేంద్ర సందర్శన:పర్యటనలో భాగంగా, ప్రధానమంత్రి మోదీ మొదటగా శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించి, ఆ తర్వాత కర్నూలులో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు.

# ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన ఉండాలి:

గుండెపోటు సమయంలో గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ కార్డియో పల్మనరీ రెసిసికేషన్, పద్ధతిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ నిర్వహిస్తున్నారు. బుధవారం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గుండెపోటు సంభవించిన సమయంలో మొదటి కొన్ని గోల్డెన్ సెకండ్లు వృధా చేయొద్దని అన్నారు. ఈ సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాన్ని రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సిపిఆర్ పై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తికి సరైన పద్ధతిలో సిపిఆర్ విధానం తెలియాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి వైద్యులు డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల అడిషనల్ డీఎంఈ తక్యుద్దీన్ ఖాన్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవో నవీన, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేయాలి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన బిజెపి



ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలో మనదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు అనగా 16వ తేదీన కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో, ఈ పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి మోదీ రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు.మొట్టమొదటిసారిగా శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్నారు.అనంతరం, కర్నూలులో జరిగే భారీ బహిరంగ సభలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొని, అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, ప్రజా సంక్షేమంపై రాష్ట్ర ప్రజలకు సందేశం ఇవ్వనున్నారు. జిఎస్టి. సరళీకరణద్వారా ధరలు తగ్గడం ప్రజలకు ఉపశమనం కలిగించిందని ఆయన కొనియాడారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంనుండి 5000 మంది బిజెపి కార్యకర్తలు తరలివస్తారనిఈ సభ లో దాదాపు 3,00,000 లక్షల ప్రజలకు ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి దాదాపుగా 5000 బస్సులు, ప్రైవేట్ వాహనాలు, అక్కడ వ్యవస్థ మొత్తం కూడా అధికారుల పర్యవేక్షణలో జరగబోతుంది. కావున బిజెపి, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి, పట్టణ మరియు ఎమ్మిగనూరు మండలం ఇన్చార్జ్, 21 వార్డు కౌన్సిలర్ %ఎ+ూ% దయాసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యులు అయ్యప్ప రెడ్డి, నందవరం మండల అధ్యక్షులు రాజశేఖర్ స్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పర చరణ్, ఎమ్మిగనూరు మండల ప్రధాన కార్యదర్శి కురువ బడేసాబ్, 19వ వార్డు ఇంచార్జ్ శిల్పి భాస్కర్, 6 వార్డు ఇంచార్జ్ కాసింనాయుడు బిజీవైఎం మాజీ అధ్యక్షులు లోకేష్ , రవి, బోయ భీమన పాల్గొన్నారు

# బెజ్జంకి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో

వరి ధాన్య కొనుగోలు పక్రియను

జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

బెజ్జంకి ప్రతినిధి, ఉదయం న్యూస్




క్రితం సీజన్ లో 12 వేల క్వింటాల పైగా వరి ధాన్యం కొన్నామని ఏఎంసి ప్రాంతంలో వరి కోతలు మొదలయ్యాయని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. ఏఎంసి మొత్తం కలియ తిరిగారు. ప్రభుత్వం నిర్దేశించిన తేమశాతం రాగానే గన్ని ల్లో నింపాలని ఆదేశించారు. తేమశాతం చెక్ చేశారు తేమశాతం వచ్చిన కూడా గన్ని లలో నింపట్లేదని అడగ్గా ధాన్యం ఆన్ లోడింగ్ మిల్లు కేటాయించ లేదని సెంటర్ సిబ్బంది తెలపగా, వెంటనే అన్ని వరిధాన్య కొనుగోలు కేంద్రాలకు ఆయా దగ్గరలోని రైస్ మిల్లను కేటాయించే ప్రక్రియను త్వరగా పూర్తి చెయ్యాలని. డీసీఎస్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. ఏఎంసి లోపల శుభ్రంగా ఉంచాలనీ తాగునీటి వసతి, టార్పలిన్ కవర్లు, పాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు ఇతర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సీజన్ లో జిల్లా మొత్తం 6లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామని రైతులు ఎవ్వరు దళారుల వద్దకు వెళ్లి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం అమ్ముకోవాలని, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ లింక్, ఆధార్ అప్డేట్ చేసుకుంటే పేమెంట్ లో ఎలాంటి సాంకేతిక సమస్యలు రావని రైతులకు పిలుపునిచ్చారు.

అనంతరం బెజ్జంకీ మండల కేంద్రంలోని పలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బండి పల్లి మణెమ్మ ఇళ్లు పరిశీలిస్తూ బాగా కట్టుకుంటున్నారని ఎన్ని బిల్లులు వచ్చాయని కలెక్టర్ అడగ్గా 3 బిల్లులు 4 లక్షలు వచ్చాయనీ మొత్తం నిర్మాణం పూర్తి కాగానే ఫైనల్ క్యాప్చర్ చేస్తానని ఏ ఈ హౌసింగ్ కలెక్టర్ కి తెలిపారు. అలాగే బండి పల్లి రాజవ్వ ఇంటిని పరిశీలిస్తూ నిర్మాణం వేగంగా పూర్తి చెయ్యాలని పే మెంట్ గూర్చి కలెక్టర్ అడగ్గా 2 బిల్లులు 2 లక్షలు అకౌంట్ లో పడ్డాయని స్లాప్ పే- మెంట్ క్యాప్చర్ చేశానని ఏ ఈ కలెక్టర్ కి తెలిపారు. ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుంటే పేమెంట్ లో ఎలాంటి సమస్యలు లేవని తప్పకుండా అకౌంట్ లో జమ అవుతాయని లబ్ధిదారులకు సూచించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ తదితరులు ఉన్నారు.

# ఒంగోలులో ఘనంగా మాగుంట జన్మదిన వేడుకలు

ఒంగోలు, ఉదయం న్యూస్, అక్టోబర్ 15 :

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి రెడ్డి జన్మదినం వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మాగుంట కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో ఆల్ ఇండియా పోర్ట్ ట్రాస్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏపీ ఛైర్మన్ షేక్ ఖలీఫా తుల్లా బాషా మరియు బి జె ఎం సి రాష్ట్ర ఉపాధ్యక్షులురాలు షేక్ సిద్ధాంబీ, కలసి ఒంగోలు గ్రంథాలయ లైబ్రేరియన్ సంపూర్ణ కాళహస్తి, ఆదిల్ ఇన్నోవేషన్ క్లబ్ ఛైర్మన్ షేక్ ఆదిల్, కరాటే కోచ్ షేక్ కరీముల్లా తో కలసి పెద్దలు మాగుంట శ్రీనివాసరెడ్డి కి చిరు సత్కారం తో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ ఖలీఫా తుల్లా బాషా మాట్లాడుతూ, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి సంపూర్ణ ఆరోగ్యం తో ప్రజలకు సేవాచేస్తూ అందరికీ అండగా ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమం లో బి జె ఎం సి కార్యకర్తలు పాల్గొన్నారు.



# అఫ్ఘాన్‌కు స్నేహహస్తంలో దౌత్యనీతి



ప్రపంచం చాలా విస్తృతం అయిన ప్రాంతం. ఎవరితో అయినా మంచిగా ఉండడమే అవసరం. దౌత్యనీతి కూడా అంతే. ఫలానా వారి కూటమిలో ఉన్నాం కనుక ఇతరులతో సంబంధ బాధవ్యాలు వద్దనుకునే రోజులు కావివి. ఎవరితో అయినా అంటే పొరుగుదేశాలతో సత్సంబంధాలు నెరపాల్సిందే. అఫ్గనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఆ దేశ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీ ఇటీవల భారత్ రావడం, ఆ దేశం కూడా సత్సంబంధాలు కోరుకోవడానికి సూచికగా చూడాలి. మనం ఇరుగుపొరుగుతో మంచిగా ఉండాలని చూడడంలో తప్పులేదు. పాక్‌తో కూడా స్నేహహస్తం చాచినా అందిపుచ్చుకోలేని దౌర్భాగ్యం పాక్ పాలకులది. వారు భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న క్రమంలో ఇటీవల ఆపరేషన్ సిందూర్ తో గట్టిగా బుద్ధి చెప్పాం. అయినా దాని గుణం మారడం లేదు. ముఖ్యంగా తాలిబన్లకు పాక్‌తో గొడవలు ఉన్నాయి. మనతో ఎలాంటి గొడవు లేవు. ఈ క్రమంలో మనతో బంధం పటిష్టం చేసుకోవాలని, మన సాయం పొందాలని అఫ్గనిస్తాన్ కోరుకుంటోంది. దీనిని అంగీకరించడం ద్వారా పాక్‌కు చెక్ పెట్టే అవకాశం వచ్చింది. అఫ్ఘాన్‌తో స్నేహం వల్ల ప్రయోజనాలే తప్ప నష్టం లేదని విదేశాంగ నిపుణులు కూడా చెబుతు న్నారు. ఇదో రకంగా వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. అలాగే చైనా, అమెరికాలకు చెక్ పెట్టే అవకాశం కూడా ఉంది. నిజానికి ఏ దేశ దౌత్య నీతి అయినా దాని సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. అన్ని దేశాలూ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటాయి. రష్యాతో చమురు బేరంపై అమెరికా కక్షకట్టినా మనం పెద్దగా పట్టించుకోలేదు. సుంకాలు విధించినా మనం బెదరలేదు. ఇప్పుడు అమెరికాకు మెల్లగా తెలిసి వస్తోంది. భారత్ పవర్ ఏమిటో ట్రంప్ రుచి చూస్తున్నారు. ఈ క్రమంలో తాలిబాన్లతో చిగురిస్తున్న భారత మైత్రి కూడా అంతే. మనతో స్నేహం కోసం వచ్చిన వారిని కాదనలేం. అలాగే తాలిబన్ ప్రభుత్వాన్ని ఇప్పటికీ గుర్తించలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఇదొక ఆసక్తికరమైన పరిణామంగానే చూడాలి. దీనిని కొందరు రాజకీయం చేస్తూ...తాలిబన్లతో జతకట్టడమేంటని విమర్శలు చేస్తున్నారు. ఇది వారి సంకుచిత ఆలోచనలను సూచిస్తుంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇలా వ్యవహరించడమేంటని దేశంలోని కొందరికి సహజంగా అశ్చర్యం కలిగించవచ్చు. కానీ విదేశాంగ విధానంలో ఇదో గొప్ప ముందడుగుగా చూడాలి. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబాన్లకు పాలానుభవం తక్కువ. మతఛాందసమే వారి ఎజెండా. అయితే దేశంలో ఇది సాగినా ప్రపంచంలో సాగదు. అందుకే వారు కూడా చెలిమి కోసం పరితపిస్తున్నారు. ఈ కారణంగానే వారు పాక్‌తో వైరం కారణంగా భారత్‌కు చేరువవుతున్నారు. అఫ్ఘానిస్తాన్ తాలిబాన్ల ప్రభుత్వాన్ని రష్యా మినహా భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఏవీ ఇప్పటి వరకు గుర్తించలేదు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీని మోదీ సర్కారు స్వాగతించడం మారుతోన్న దౌత్య సమీకరణాలకు సంకేతంగా చూడాలి. తాలిబాన్లు అనేవారిని సోవియట్ రష్యయాకు వ్యతిరేకంగా పాక్,అ అమెరికా, ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలు పెంచి పోషించాయి. అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ సేనలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలన్నీ కలిసికట్టుగా పాక్ సహకారంతో తాలిబాన్లను రూపొందించారు. వీరంతా తిరుగుబాటు చేసి ఆనాటి దేశ అధ్యక్షుడు నజీబుల్లాను పదవీచ్యుతిడిని చేసి ఉరితీసి చంపారు. తాలిబాన్లకు వ్యతిరేకంగా పోరాడిన అహ్మద్ షా మసూద్‌కు భారత్ అన్ని విధాలుగా సహాయమందించింది. తాలిబాన్ల మొదటి ప్రభుత్వం 1996-2001లో అఫ్ఘానిస్తాన్‌లో పాకిస్థాన్‌కు ఆడింది ఆటగా సాగింది. ఆ తర్వాత అమెరికా, నాటో దేశాల చేతుల్లో కీలు బొమ్మలు అయిన పాలకులు 2021 వరకు అఫ్ఘానిస్తాన్‌ను పరిపాలించినా తాలిబాన్లను నిర్మూలించలేకపోయారు. అమెరికా నిష్క్రమణ అనంతరం 2021లో అఫ్ఘానిస్తాన్‌లో మళ్లీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబాన్లు ఈ సారి పాక్ పాలకుల కనుసన్నలలో కాకుండా స్వతంత్రంగా బాహ్య ప్రపంచం వైపు చూడడం మొదలుపెట్టారు. పాకిస్థాన్‌తో విబేధిస్తూ తమ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్య మివ్వడం ప్రారంభించారు. దీనికితోడు వారి సరిహద్దు సమస్య తీవ్రంగా ఉంది. ఫక్తూన్ ప్రాంతం తమదని వారు బ్రిటిష్ కాలం నుంచే పోరాడుతున్నారు. ఓ రకంగా బ్రిటిష్ గీసిన సరిహద్దును అఫ్ఘాన్లు ఎప్పుడూ సమర్థించడం లేదు. అంగీకరించడం లేదు. దాయాది దేశానికి ఊపిరాడనివ్వకుండా చేస్తోన్న తాలిబాన్లతో భారత్ వ్యూహాత్మక స్నేహం మన దేశ ప్రయోజనాలు లక్ష్యంగా ఉన్ననడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్‌కు చెప్పుకోదగ్గ ఈ దౌత్య విజయం డోనాల్డ్ ట్రంప్ చేసిన గాయాల తర్వాత ఒక ఉపశమనంగా చూడాలి. గతంలో పాకిస్థాన్ చెప్పినట్లుగా తాలిబాన్ల అధినాయకుడు ముల్లా ఉమర్ నడువగా ఇప్పుడు అతని కుమారుడు, ప్రస్తుత రక్షణమంత్రి ముల్లా యాఖూబ్ మాత్రం భిన్నంగా నడుచుకుంటున్నాడు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కావడం పాకిస్తాన్‌ను కలవరపరిచిందనే చెప్పాలి. ఓవైపు అంతర్గత దాడులు, వేర్పాటు వాదలు విజృంభణ వంటి సమస్యలు ఎదుర్కొంటున్న పాక్ ఈ పరిణామాన్ని ఊహించలేదు. అమెరికాతో జతకట్టిన సంబంరంలో భారత్‌కు పక్కలో బల్లెంగా మారాలని కలలు కంటున్న తరుణంలో ఇది ఓ కొత్త తలనొప్పి అని చెప్పక తప్పదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడిని పాకిస్థాన్ పేరు ప్రస్తావిస్తూ అఫ్ఘానిస్తాన్ మాత్రం నిర్ద్వంద్వంగా ఖండించింది. ఇది మామూలు విషయం కాదు. భారత దౌత్యనీతికి విజయం. మొత్తంగా మనకు వ్యతిరేకంగా అమెరికా పాక్‌ను దువ్వడం, అఫ్ఘాన్ మనకు చేరువ కావడం అన్నది ప్రపంచంలో మారుతున్న సమీకరణాల కు సంకేతంగా చూడాలి. ఇందులో దేశ ప్రయోజనాలే తప్ప మరోటి ఎంతమాత్రం లేదు. అఫ్ఘాన్ ద్వారా మనం లబ్ది పొందే అవకాశం దక్కడంతో పాటు, పాక్‌కు చెక్ పెట్టేందుకు మరింత బలం చేకూరిందనే చెప్పాలి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## పిడుగురాళ్లలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, అక్టోబర్ 15 :**




పిడుగురాళ్ళ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల లెనిన్ నగర్ యూపీ హైస్కూల్ లో బుధవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా పిల్లలకు కుర్చీల ఆట నిర్వహించారు. ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల సిడిపిఓ పి రాజేశ్వరి బాలికల హక్కు, భద్రత, ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పి. రాజేశ్వరి, సూపర్వైజర్ ఎస్. నాగమణి, హెడ్ మాస్టర్ నాగేశ్వర రావు, రామ లింగం, టీచర్స్ వనజ, జమీల, అంగన్వాడీ కార్యకర్తలు ఎస్ ఎల్ పద్మ, హసీనా,సరళ, ఖుదా జోష్ఫి, శ్రీదేవి, అన్నమ్మ, రూప తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం-దృఢత-స్నేహం- వృత్తిపరమైన నిబద్ధతతో ప్రజల నమ్మకాన్ని గెలుద్దాం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్.,

**ఉదయం న్యూస్ వనపర్తి.**




అవినీతికి, సివిల్ తగాదాలకు దూరంగా ఉండండ. నిజాయితీ, పారదర్శకత, వృత్తి నైతిక విలువలు పాటించాలి ప్రాథమిక పోలీసింగ్, సాంకేతికత, శిక్షణ, ప్రజలతో భాగస్వామ్యంపైన ప్రధాన దృష్టి సారించాలిలి వనపర్తి పోలీస్... మీ పోలీస్.డి.జి.పి సూచనలపై వనపర్తి ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లాపోలీసు అధికారులతో దృశ్య సమీక్ష సమావేశం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం రోజు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్., తెలంగాణ రాష్ట్ర డి.జి.పి శ్రీ శివధర్ రెడ్డి, ఐపీఎస్., సూచనల మేరకు జిల్లా పోలీసు అధికారులతో దృశ్య సమీక్షా సమావేశం నిర్వహించారు.డి.జి.పి సూచనలుప్రాథమిక పోలీసింగ్ %-% ప్రజలతో అనుసంధానం, వేగవంతమైన స్పందన, మరియు స్థానిక సమాచార సేకరణ.సాంకేతికత మరియు ఆధునీకరణ %-% డేటా ఆధారిత పోలీసింగ్, సైబర్ సామర్థ్యాల పెంపు, %ూతీవంఱఝఱజవ ూఱుౌ్‌ఇఎం% వినియోగం.శిక్షణ మరియు క్రమశిక్షణ %-% పోలీస్ బలగాల నైపుణ్యాల పెంపు, క్రమశిక్షణ పట్ల దృఢ నిబద్ధత.ప్రజలతో భాగస్వామ్యం %-% మహిళా సంఘాలు, విద్యార్థులు, మరియు మీడియాతో సమన్వయం పెంపు.పేదల సమస్యల పట్ల స్పందన బలహీన వర్గాల బాధలువిని, న్యాయంగా పరిష్కరించడం.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మన కర్తవ్యం కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాదు, ప్రజల్లో నమ్మకం కలిగించడం కూడా. ప్రజల విశ్వాసమే నిజమైన పోలీసింగ్ కొలమానం అని స్పష్టం చేశారు. యూనిఫార్మ్ ధరించడం ఒక గౌరవం %-% ప్రజలకు భద్రత, న్యాయం అందించడం మన బాధ్యత. అవినీతికి పాల్పడే వ్యక్తి వల్ల పోలీసు వ్యవస్థ ప్రతిష్ట దెబ్బతింటుంది కాబట్టి అవినీతికి దూరంగా ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తూ మనం తీసుకునే ప్రతి నిర్ణయం పారదర్శకంగా, న్యాయబద్ధంగా ఉండాలి. కుటుంబ వివాదాలు వచ్చినప్పుడు ప్రజలకు శాంతి, సర్దుబాటు దిశగా మార్గనిర్దేశం చేయడం కూడా పోలీసుల ధర్మం. వివాదాలను పెంచడం కాదు, పరిష్కారం చూపడం పోలీసుల విధి. ప్రతి కేసులో ప్రతి స్పందన ప్రజల పట్ల మన నిబద్ధతను ప్రతిబింబించాలి.ప్రజలు భయం లేకుండా జీవించే త్వరిత న్యాయం అందించే వ్యవస్థ, పోలీసుల పట్ల విశ్వాసం కలిగిన సమాజం %-% ఇదే మన వనపర్తి పోలీసు లక్ష్యమని ఎస్పీ అన్నారు.ఈ దృశ్య సమీక్ష సమావేశంలో వనపర్తి జిల్లా ఎఆర్ అదనపు ఎస్పీ, శ్రీ వీరారెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ, ఉమమహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాసులు, సీసీఎస్ ఎస్సై, రామరాజు, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, జిల్లా పోలీస్టేషన్ల నుండి సీఐలు, ఎస్సైలు, మహిళ పోలీసు సిబ్బంది, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ నిర్భర భారత్ అభియాన్ ఇంచార్జి గా పాంగి మత్స్య కొండ బాబు

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు**



/హుకుంపేట అక్టోబర్ 15 బుధవారం : ఆత్మ నిర్భర భారత్ సంకల్ప అభియాన్ హుకుంపేట మండల ఇంచార్జి గా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు నియమితులయ్యారు, మంగళవారం పాడేరు లో నిర్వహించిన జిల్లా కార్యసాల లో ఇంచార్జి బాధ్యతలు బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి, అరకు పార్లమెంట్ ఇంచార్జి పుట్ట గంగయ్య ప్రకటించారు,మత్స్య కొండ బాబు తో పాటు హుకుంపేట మండల సహకార బ్యాంకు డైరెక్టర్ వంతల గాసన్న, అరకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జన్ని చిన్న తల్లి నీ సభ్యులు గా నియమించారు, ఈ సందర్భంగా ఆత్మ నిర్భర భారత్ అభియాన్ ఇంచార్జి పాంగి మత్స్య కొండ బాబు మాట్లాడుతూ స్వదేశీ వస్తువుల వినియోగంతో దేశ ఆర్థిక సుస్థిరత, దేశ బలోపేతం, చేతి వృత్తిదారులకు కలిగే భరోసా గురించి మండలంలోని కళాశాల, పాఠశాలలు, పంచాయతీ గ్రామాలలో మండల అధ్యక్షులు, మండల నాయకులతో కలిసి విస్తృత ప్రచారం అవగాహనా కల్పించడం జరుగుతుంధని పేర్కొన్నారు,గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు సెప్టెంబర్ 25 పండిట్ దీన్ దయల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రారంభం అయినా ఈ కార్యక్రమం లో ప్రతి ఇంటా స్వదేశీ -ఇంటింటా స్వదేశీ నినాదం తో డిసెంబర్ 25 దివంగత ప్రధాన మంత్రి అటల్ బీహార్ వాజ్ పాయ్ గారి జయంతి వరకు కార్యక్రమం మండలం లో కొనసాగుతుందని అన్నారు,మండల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం అయ్యి కార్యక్రమం విజయవంతం చెయ్యడానికి కృషి చెయ్యాలని ఒక ప్రకటన లో కోరారు.

## బధిరులకు సైన్ లాంగ్వేజ్ ద్వారా నైపుణ్యం

**జాయింట్ కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ**

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు, అక్టోబర్ 15:**



విభిన్న సామర్థ్యాలు కలిగిన వ్యక్తులను, ముఖ్యంగా వినికిడి లోపం ఉన్న వారిని, నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దడం ఎంతైనా అవసరమని జాయింట్ కలెక్టర్ %ు% ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ అన్నారు. సమాజంలో బధిరుల కోసం ప్రత్యేకమైన సైన్ లాంగ్వేజ్ ఉంటుందని, వారిని పూర్తి నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా తయారు చేయవచ్చని బుధవారం స్థానిక కాఫీ క్లబ్ లో నిర్వహించిన జాతీయ ప్రపంచ సంకేతిక దినోత్సవ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ %ు% ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ ముఖ్య అతిథికా పాల్గొన్నారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ %ు% ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ సైన్ లాంగ్వేజ్ అనేది ఒక నాట్యం లాంటిదని వివరించారు. పూర్వకాలంలో భరతనాట్యంలో మాటలు లేకుండా, కేవలం ముఖ కవళికలు, చేతుల సంజ్ఞల ద్వారానే మహాభారతం, రామాయణం వంటి కథాంశాలను చెప్పేవారని ఉదహరించారు. సైన్ లాంగ్వేజ్‌కు యూనిఫామ్ లాంగ్వేజ్ ఉందని, ఇది ఒక ఆర్టిస్టిక్ టాలెంట్ అని, ఆసక్తి ఉన్నవారు దీనిని నేర్చుకోవచ్చన్నారు.

సినీ రంగంలో వినికిడి, మాట లోపం ఉన్న నటి అభినయను ఉదాహరణగా పేర్కొన్నారు. ఆమె 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' వంటి సినిమాల్లో అద్భుతంగా నటించారని తెలిపారు. ఆర్టిస్టిక్ ఫీల్డ్‌లో ఆసక్తి ఉన్నవారికి కాంటాక్ట్‌లు ఏర్పాటు చేయడానికి తాము బాధ్యత తీసుకుంటామని వక్త హామీ ఇచ్చారు.

ఉపాధి అవకాశాల గురించి మాట్లాడుతూ, కొన్ని ప్రముఖ సంస్థలైన కేఎఫ్‌సీలు, మెక్‌డొనాల్డ్స్ వంటివి కంప్లీట్‌గా సైన్ లాంగ్వేజ్ బేస్డ్‌గా డెలివరీలు, ఆర్డర్స్ తీసుకుంటున్నాయని తెలిపారు. ఈ తరహా విధానాన్ని ఐటీడీఏ ప్రాంతంలో కూడా ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉంటే, సైన్ లాంగ్వేజ్ ఆధారంగా ఆర్డర్లు ఇవ్వడం, తీసుకోవడం వంటి కార్యకలాపాలను నిర్వహించవచ్చన్నారు. ఇంట్లో ఉన్న బధిరులకు ఈ సైన్ లాంగ్వేజ్ నేర్పిస్తే, వారు తమ భావాలను వ్యక్తపరచడానికి వీలవుతుందని, కాబట్టి అందరూ దీనిని నేర్పించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు బధిరుల కోసం ప్రత్యేకమైన సైన్ లాంగ్వేజ్ (చిహ్నాలతో ఉన్న) గోడ ప్రతిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సాహిత్, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచలకులు కవిత, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్రమోదీ కర్నూలు జిల్లా పర్యటనకు సంబంధించి పీఎంవో అధికారిక ప్రకటన విడుదల

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఈనెల 16న ప్రధాని కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత కర్నూలులో సుమారు రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. రూ.2,880 కోట్లతో చేపట్టనున్న కర్నూలు-3 పూలింగ్ స్టేషన్ ని అనుసంధానం చేసే ట్రాన్స్ మిషన్ వ్యవస్థకు ప్రధాని శంఖుస్థాపన చేయనున్నారు. రూ.4,920 కోట్లతో ఓర్వకల్, కొప్పర్తి పారిశ్రామిక కారిడార్లలో పనులకు, పాపాఘ్ని నదిపై నిర్మించిన వంతెనకు, ఎస్.గుండ్లపల్లి - కనిగిరి బైపాస్ కు శంకుస్థాపన చేస్తారు. జాతీయ పారిశ్రామిక కారిడార్ డెవలప్మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (%చీ×జఱ×ు%), ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (%ూ్రా××జ%)లు సంయుక్తంగా ఈ రెండు కారిడార్ల అభివృద్ధి చేపడతాయని కేంద్రం తెలిపింది. రెండు కారిడార్లలో సుమారు రూ.21 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి.. సుమారు లక్ష మందికి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామని పేర్కొంది. ఇది రాయలసీమ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇస్తుందని, అంతర్జాతీయ పోటీలో నిలవడానికి ఆస్కారం ఉంటుందని కేంద్రం భావిస్తోంది.రూ.960 కోట్లతో అభివృద్ధి చేస్తున్న సబ్బవరం-షీలానగర్ మధ్య గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణానికి ప్రధాని శంకుస్థాపన

చేయనున్నారు. రూ.1140 కోట్లతో చేపడుతున్న పీలేరు-కాలూరు మధ్య నాలుగు లేన్ల రహదారి విస్తరణకు, గుడివాడ-నుజెళ్ల మధ్య రైల్వే ఓవర్ బ్రిడ్జికి కూడా ప్రధాన మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రూ.1200 కోట్లతో చేపట్టిన కొత్తవలస-విజయనగరం నాలుగో లేన్ ను, పెందుర్తి-సింహాచలం మధ్య రైల్ ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించనున్నారు. కొత్తవలస-బొద్దవార, శిమిలిగుడ- గోరాపూర్ సెక్షన్ లను, గెయిల్ గ్యాస్ పైప్ లైన్ ను జాతికి అంకితం చేయనున్నారు.



## పౌష్టికాహారం తల్లీ పిల్లకు ఆరోగ్యకరం

**పిడుగురాళ్ల సిడిపిఓ పి. రాజేశ్వరి వెల్లడి**

**పిడుగురాళ్ల, అక్టోబర్ 15 :**

ఐసిడిఎస్ పిడుగురాళ్ల ప్రాజెక్టు ఆధ్వర్యంలో పిడుగురాళ్ల చెరువు కట్ట బజార్ 14వ సచివాలయం నందు బుధవారం 8వ రాష్ట్రీయ పోషణ మాసం సందర్భంగా పౌష్టికాహారం పై అంగన్వాడీ పిల్లలకు, తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిడుగురాళ్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పి రాజేశ్వరి, సూపర్వైజర్ ఎస్ నాగమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి విద్యార్థులకు అదేవిధంగా వారి తల్లిదండ్రులకు పౌష్టికాహారం గురించి, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధికారులతో పాటు మహిళా పోలీస్ ఓ. అంజలి, ఏఎన్ఎం ఎం. సుజాత, ఆశా వర్కర్లు కే భాగ్యలక్ష్మి, ఎస్ కే బీబీజాన్, అంగన్వాడీ కార్యకర్తలు టీ. లక్ష్మీ దుర్గ, షేక్ హసీనా, పి రత్నకుమారి, ఎన్ సుభాషిని, ఎస్కే పీర్ మాబుబ్బి, ఏ. భూలక్ష్మి, పి. చంద్రమ్మ, జి. అన్నమ్మ, వీ. రూపా, షేక్ ఖుదా జోష్ఫి తదితరులు పాల్గొన్నారు.

## భూమి విరాళం ఇచ్చిన: అన్నాడి విమల




**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**

కూరెళ్ళ గ్రామానికి చెందిన అన్నాడి విమల భర్త కీ.శే. అనంత రెడ్డి యొక్క సొంత పట్టా భూమి సర్వేనెంబర్ 30-31 విస్తీర్ణం 0.0925 గుంటల భూమిని కూరెళ్ళ గ్రామంలో పాఠశాల మరియు అంగన్వాడి సెంటర్ నిర్మాణ కోసం కూరెళ్ళ గ్రామపంచాయతీ కి దానం చేస్తూ రిజిస్ట్రేషన్ చేసి కోహెడ తహసిల్దార్ పి. చంద్రశేఖర్ చేతుల మీదుగా డాక్యుమెంట్ ను కూరెళ్ళ గ్రామపంచాయతీ కార్యదర్శి బి. సతీష్ అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో మండల గిర్దవర్-%××% కోహెడ బి. ఎల్లయ్య భూభారతి ఆపరేటర్ స్వామి మరియు కూరెళ్ళ గ్రామస్తులు అన్నాడి బుచ్చి రెడ్డి, అన్నాడి కొండల్ రెడ్డి,గాజుల మల్లయ్య ,బండారి శ్రీశైలం, గాజుల వెంకటేశ్వర్లు, చేపూరి శ్రీశైలం, బండారి రవీందర్, బండారి రవి, బండారి రమేష్ గాజుల రవి మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు ఇట్టి సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ. ప్రస్తుత కాలంలో విలువైనటువంటి భూమిని గ్రామ అవసరాల నిమిత్తం దానం చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నాడి విమల శాలువాతో సత్కరించి అభినందించారు మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## మావోయిస్టు నెట్‌వర్క్ కూలిపోతోంది

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



గడ్చిరోలి ప్రాంతంలో వారి ఉనికికి గట్టి దెబ్బగా సీనియర్ మావో లీడర్ మల్లోజుల వేణుగోపాల్ రావు 60మంది దళ సభ్యులతో కలిసి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయారు.ఈ పరిణామం కేంద్ర గృహ వ్యవహారాల మంత్రి అమిత్ షా దృఢమైన, ఫలితాలపై దృష్టి పెట్టిన మరియు కాలపరిమిత వ్యూహానికి ప్రతిబింబం. ఆయన లక్ష్యం 2026 మార్చి నాటికి నక్సలిజం పూర్తి నిర్మూలన స్పష్టంగా అమలవుతోంది. అంతర్గత భద్రత పట్ల ఆయన రాజీ లేని వైఖరి, దృఢమైన అమలు స్పష్టమైన ఫలితాలను ఇస్తున్నాయి. ఆయన మాటలు ఇప్పుడు కార్యరూపం దాల్చుతున్నాయని చెప్పడానికి ఈ లొంగుబాటులే నిదర్శనం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశంలో శాంతి, భద్రత మరియు అభివృద్ధికి ఇచ్చిన హామీలను సాకారం చేస్తోంది.

## బద్వేల్ నియోజకవర్గంలో భూములు అక్రమంగా ఆక్రమించుకున్న వారిపై కొరడా జులిపిస్తున్న రెవెన్యూ అధికారులు...

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

గత నెల రోజుల నుండి ఇప్పటివరకు నియోజకవర్గంలో పరిధిలోని పలుచోట్ల ఏ డబ్ల్యూ ల్యాండ్లను గుర్తించి హెచ్చరిక బోర్డులు నాటుతున్న రెవెన్యూ అధికారులు...ఈరోజు బద్వేల్ మండలం వీరపల్లి గ్రామ సె: 528-2లోని 3 ఎకరాల భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు...గత లో మాదిరిగా భూ అక్రమాలు జరగకుండా కట్టడి చేసేందుకు టిడిపి నియోజకవర్గ నాయకుడు ,రెవెన్యూ అధికారులకు కట్టడి చేయమని తెలిపినట్టు తెలుస్తుంది...

## కాంగ్రెస్ పార్టీలో చేరిన BRS నాయకులు కార్యకర్తలు .



**ఉదయం న్యూస్ వనపర్తి.**

రేవల్లి మండలం వడ్డెగేరి కి చెందిన 15 మంది %BRS% నాయకులు, కార్యకర్తలు బుధవారం గ్రామ నాయకులు వడ్డే శేఖర్, బాల్ రెడ్డి మండల అధ్యక్షుడు పర్వతాలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణంలోని తిరుమల హిల్స్ లో గల తన నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా %దీ=ూ% పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని నేడు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంచితనాన్ని చూసి ఆకర్షితులమైన తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారుకార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యశీలారెడ్డి, సురేష్ గౌడ్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఏపీకి ప్రత్యేక హెూదా, రాష్ట్ర విభజన హామీల అమలు అంశంపై కర్నూలు సభలో ప్రధాని మోదీ ప్రసంగించాలి... వామపక్షాల డిమాండ్..

**దేవనకొండలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మోడీ గో బ్యాక్ అంటూ ర్యాలీ.. అనంతరం నిరసన...**




**ఉదయం న్యూస్: దేవనకొండ అక్టోబర్ 15**

ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా,విభజన హామీలు అమలు చేయని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించని ప్రధాని మోడీ పర్యటనను వ్యతిరేకిస్తున్నామని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు లు పేర్కొన్నారు. బుధవారం దేవనకొండలో సీపీఐ,సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో మోడీ గో బ్యాక్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్లో సీపీఎం నాయకులు అశోక్ అధ్యక్షతన నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు జిల్లాకు రావడం వలన ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. విద్యార్థులకు,

కార్మికులకు, రైతులకు ఇబ్బందులకు గురి చేస్తూ బహిరంగ సభలకు బస్సులు ఆటోలలో ప్రజలను తరలించడం, ప్రజాధనాన్ని వృధా చేస్తూ ఇలాంటి సభలు నిర్వహించుకుంటూ కాలయాపన చేస్తున్నారు. కర్నూలు జిల్లాకు వచ్చే మోడీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసి కర్నూల్ లోకి అడుగుపెట్టాలని వారన్నారు. రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, వెనకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలకు నికర జలాలు కేటాయించి కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం కాకుండా ఆపకుండా తీరని అన్యాయం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ గో బ్యాక్.. కర్నూల్లో పర్యటించే నైతిక హక్కు నీకు లేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు యూసుఫ్, సూరి,బజారి, కెపి రాముడు, సుధాకర్, కందప్ప, పాండురంగడు,హరిచంద్ర, మహేంద్ర, సుభాన్, నాగేంద్రబాబు,రంగన్న, మహేష్ రామంజి, రఫీ, శ్రీనివాసులు, విజయ్, రాము, కోదండ, భాస్కర్, సుబ్బయ్య, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదం తక్కువ - భయానకం ఎక్కువ.

**స్మశాన వాటికలో దట్టమైన ముళ్లపొదలు**

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

శిరివెళ్ల : మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో హిందూ ప్రధాన శ్మశాన వాటిక గత కొన్నేళ్లుగా అభివృద్ధికి నోచుకోలేదని చీకటి పడితే భయానక వాతావరణం నెలకొని ఉన్నదని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు తగిన వసతులు ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెపుతున్నాయేగాని ఆచరణకు మాత్రం నోచుకోవడం లేదని శిరివెళ్ల హిందూ స్మశాన వాటిక ప్రజలు పేర్కొంటున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించి ఆహ్లాదకర వాతావరణం సృష్టించాలని ప్రభుత్వం ఆదేశిస్తున్నప్పటికీ శిరివెళ్ల హిందూ స్మశాన వాటికలో మాత్రం భయానక వాతావరణం నెలకొన్నదని అంటున్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోలేక పోవడంతో ముళ్ళపొదలు. అపరిశు భ్రత వాతావరణం నెలకొని ఉండడంతో ఆహ్లాదకర వాతావరణం కంటే భయానక వాతావరణం నెలకొని ఉన్నదని దహన సంస్కారాలు చేయాలన్నా తీవ్ర అవస్థలు పడుతున్నట్లు పలువురు గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. రెండు ప్రధాన చర్చిలు రెండు ప్రధాన ఎస్సీ సామాజిక వర్గ కాలనీలకు వెళ్లాలంటే హిందూ స్మశాన వాటికను దాటి వెళ్లాలని ఒక వైపు సిసి రోడ్డు మరోవైపు మట్టిరోడ్డు ఉన్నదని స్మశాన వాటికకు ఈ రహదారులు ఆనుకొని అతి సమీపాన ఉండడంతో చిన్నారులు అనారోగ్యానికి గురైన వ్యక్తులు మహిళలు చీకటి పడగానే అటువైపు వెళ్లాలంటే బెంబేలెత్తిపోతున్నట్లు పేర్కొంటున్నారు.



హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు దహన సంస్కారాలు చివరి మజిలీలో జరపాల్సిన కార్యక్రమాలకు అక్కడి పరిసరాలు అసౌకర్యంగా ప్రతిబంధకంగా ఉన్నాయని హిందూ స్మశాన వాటికకు సంబంధించిన ప్రజలు తెలియజేశారు

శిరివెళ్ల మేజరు గ్రామ పంచాయితీ లోని పలు హిందూ కాలాలనిల నుంచి మృతదేహాలను తీసుకొచ్చి అక్కడ ఉన్న శ్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహిస్తారు. వేల సంఖ్యలో జనాభా కలిగి ఉన్నారని శ్మశాన వాటికలో సరైన వసతులు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని అంటున్నారు.. వర్షం కురిస్తే పరిస్థితి మరింత దయనీయంగా ఉంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

యొక్క అధికారులు మరియు శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ అధికారులు స్పందించి హిందూ స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించి ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని పలువురు పేర్కొన్నారు.

# వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



మండలంలోని నందికుంట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. బుధవారం టిడిపి మండల నాయకులు జహ్రుల్లా ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య వైసీపీ కార్యకర్తలు శ్రీనివాసరెడ్డి, మహేశ్వర రెడ్డి, వార్డు మెంబర్లు చిన్న శంకర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి లతో పాటు పలువురికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేస్తున్న సంక్షేమం అభివృద్ధిని చూసి వైసిపి పార్టీ నాయకులు టిడిపిలోకి రావడం జరుగుతుంది అన్నారు. టిడిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నందికొట్కూరు నియోజకవర్గం అభివృద్ధి జరిగింది అన్నారు. రాబోవు రోజుల్లో కూడా నియోజకవర్గం నుంచి మరింతమంది వైసీపీ నుంచి టిడిపిలోకి రావడం జరుగుతుంది అన్నారు. అనంతరం టిడిపిలోకి వచ్చిన నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ టిడిపి చేస్తున్న అభివృద్ధిని చూసి టిడిపి పార్టీలోకి రావడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో టిడిపి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తామన్నారు.

# హుస్నాబాద్ లో బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం.!

**పాల్గొన్న ఏఐసీసీ పరిశీలకురాలు జ్యోతి రాథోలే, మంత్రి పొన్నం ప్రభాకర్**




**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

హైదరాబాద్ కు చెందిన ఐపీఎస్ అధికారి పురాన్ ఉన్నత అధికారుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు.మృతుడి భార్య ఐఏఎస్ అధికారిని మృతదేహం మార్చురీ లో ఉంచి వారం రోజులుగా న్యాయంకోసం పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరం.ఎనిమిది మంది అధికారుల పేర్లు రాసి ఆత్మహత్య చేసుకుంటే కంటి తుడుపు చర్యగా కేవలం రాష్ట డిజిపిని మాత్రమే తొలగించారు.బిఆర్ఎస్, బిజెపి కలిసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్లు గల్లంతు చేసే సన్నాహానికి పాల్పడుతున్నారు, దీనిపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తాంఎవరు ఎన్ని కుట్రలు చేసినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది.రాజకీయ లబ్ధి కోసం కేటీఆర్, హరీష్ రావు బిఆర్ఎస్ అభ్యర్థి సునీతను ఎన్నికల ప్రచారంలో కన్నీరు కారుపిస్తూ ప్రచారం చేయిస్తున్నారు.

# 23న శ్రీ కోదండరామ పిరమిడ్ ధ్యాన మందిరం ప్రారంభోత్సవం

**హాజరుకానున్న 110 సంవత్సరాల హిమాలయ యోగి శ్రీశ్రీశ్రీ స్వామి సదానందగిరి మహారాజ్.**

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే కేఈ శాంబాబు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లె గ్రామ సరిహద్దులలో వెలసిన బోడకొండ శ్రీ తిమ్మప్ప స్వామి,శ్రీ పకీరప్ప స్వామి పుణ్యక్షేత్రం నందు 50 లక్షల పైగా నిధులతో దాత శింగంశెట్టి గురునాథ్ నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ఈనెల 23వ తేదీ,గురువారం రోజున ప్రారంభిస్తున్నట్లు శింగంశెట్టి గురునాథ్, అప్పా ప్రభాకర్,ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్ లు తెలియజేశారు.బుధవారం రోజున వారు మాట్లాడుతూ 110 సంవత్సరాల వయసు గల హిమాలయ యోగి శ్రీశ్రీశ్రీ స్వామి సదానందగిరి మహారాజ్ స్వర్ణ హస్తములతో శ్రీ కోదండ రామ పిరమిడ్ ధ్యాన మందిరాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు తెలియజేశారు.ఈ పిరమిడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శాంబాబు హాజరవుతారని వారు తెలియజేశారు. పిరమిడ్ నందు చేసే ధ్యానం వలన ఎన్నో లాభాలు ఉన్నాయని వారు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని వారు తెలియజేశారు. ధ్యానాన్ని అలవర్చుకోవడం ద్వారా మనుషులలో కలిగే ఆందోళన,భయం, విసుగు,దుఃఖము,నిరాశ మరియు మూఢనమ్మకాలు వంటివి తొలగిపోతాయని వారు తెలియజేశారు. బోడబండ పుణ్యక్షేత్రం నందు 23వ తేదీన జరిగే శ్రీ కోదండ రామ పిరమిడ్ ధ్యాన మందిర ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.పిరమిడ్ ప్రారంభోత్సవం రోజున కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు, నాయకులు మరియు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దాత శింగంశెట్టి గురునాథ్, అప్పా ప్రభాకర్,ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్ లు తెలియజేశారు.

# కర్నూలు జిల్లా ఆదోని మార్కెట్ యార్డ్ లో పత్తికి గిట్టుబాటు ధర క్వింటాలకు రూ 10,500 లు కల్పించాలని టెండర్ ఫారం రెండు గంటల లోపల వేసి ,తూ కాలు వేయాలి.

**పత్తిని సీసీ ద్వారా వెంటనే కొనుగోలు చేయాలి రైతు సంఘం డిమాండ్!!!!!**

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**



బుధవారం:-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదోని మార్కెట్ యార్డ్ లో పత్తి చెక్కులను పరిశీలించి ,రైతులతో మాట్లాడి, రైతులతో కలిసి మార్కెట్ యాడ్ కార్యాలయం ముందు ధర్నా చేసి మార్కెట్ సెక్రటరీ గారికి మెమొరండం ఇవ్వడం అయినది.

ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఆధ్యక్షులు కే వెంకటేశులు, జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య సంయుక్తంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు ముందుగా రావడం వల్ల రైతులు సంతోషించి పత్తి, మిరప, వేరుశనగ ,ఉల్లి పంటలు వేసినారు. పంట చేతికొచ్చి దశలో అధిక వర్షాలు వల్ల ఉల్లి రైతులు పూర్తిగా నష్టపోయినారు. ప్రభుత్వము ఉల్లికి క్వింటాలకు 1200 రూపాయలు ఉంటామని ఎక్కడ కూడా కొనలేదని వారు ఉన్నారు.

పత్తి ,మిరప అధిక వర్షాల వల్ల పంటలు కుళ్లిపోయినాయి. కాయలు నల్లగా మారి, చెట్టు మొత్తం ఎర్రబారి పోయినాయి. పత్తి ఎకరానికి నాలుగైదు క్వింటాలు కూడా రావు. ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోని ,నష్టపోయిన రైతుకు ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వారు అన్నారు.అరకొర పండిన పత్తిని మార్కెట్ కి తీసుకొస్తే ఇక్కడ వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధర 8, 110 రూపాయలు ఎక్కడ కూడా కొనడం లేదు. ఆదోనిలో వ్యాపారస్తులు రూ 4,000 నుంచి 6,500 వేలకు మించి పత్తి కొనడం లేదు. కమీషన్ ఏజెంట్లు రెండు దళాలీలు, వడ్డీ, తూకాల్లో మోసం చేస్తూ రైతులను నిలువునా ము%శీ% చేస్తున్నారని వారు అన్నారు. అధికారులు రాజకీయ నాయకులు ఇక్కడ జరుగుతున్న అవినీతిని అరికట్టలేక పోతున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా మార్కెట్ యార్డ్ సెక్రటరీ మార్కెట్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని వారు డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఈరన్న, హనుమంతు, వీరేష్ ,భాష వ్య, క, స సంఘం జిల్లా నాయకులు కే లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజే అబ్దుల్ కలాం గారి 94వ జయంతి




**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

నేడు మిస్సైల్ పితామహుడు, భారత రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం గారి 94వ జయంతిని పురస్కరించుకొని ప్రపంచ విద్యార్థుల దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా అధ్యక్షులు టి అమీర్ బాషా నేతృత్వంలో, ప్రభుత్వ ఉపాధ్యాయుడు సి రామకృష్ణ, టి ఇమ్రాన్ భాష, ఉపాధ్యాయ బృందం కలిసి ఆళ్లగడ్డ నగరంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో గల అబ్దుల్ కలాం గారి విగ్రహానికి పూలమాల అర్పించి, భారత్ మాతాకీ జై, అబ్దుల్ కలాం అమర్ రహే అంటూ నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా అపుస్మా అధ్యక్షుడు టి అమీర్ బాషా మాట్లాడుతూ అబ్దుల్ కలాం గారు పేపర్ బాయ్ నుండి మిస్సైల్ శాస్త్రవేత్తగా, ప్రజల రాష్ట్రపతిగా ఎదిగి సమాజానికి ఆదర్శవంత జీవనం గడిపి అందరికీ ఆదరణీయుడుగా నిలిచి కలలు కనండి సాకారం చేసుకోండి అన్న పిలుపుతో విద్యార్థులలో, యువతలో ప్రేరణ కలిగించిన చైతన్య దీప్తి అని తెలుపుతూ వారి జీవనంను ఆదర్శంగా తీసుకొని ఆచరణలో నిలిపినప్పుడే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు సి రామకృష్ణ మాట్లాడుతూ ఈ తరం లో ఇలాంటి మహనీయుని మన కళ్లతో చూడటం మన మన అందరి భాగ్యం వారి నిజాయితీ దేశభక్తి సరళ జీవనం గడిపి భారతీయుల హృదయాలలో ముఖ్యంగా యువత విద్యార్థులలో తనదైన ముద్ర వేసుకున్న మహాత్ముడిని ప్రశంసించారు



# చెంచు కాలనీ నందు మెడికల్ క్యాంపు నిర్వహణ

**ఉదయం న్యూస్ చాగలమర్రి**

చాగలమర్రి-3 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధి లో బుధవారం రోజు చాగలమ్మ చెంచు గూడెం ని కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సురేంద్ర బాబు సందర్శించి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ప్రజలకు అర్థమవు విధం గా జ్వరాలు విజృంభించు విధనాలా గురించి వివరించడము జరిగింది మరియు వచ్చిన వారికి అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం మరియు జ్వరాలు రాకుండా ఉండేందుకు జాగ్రతలు వివరించడము జరిగింది ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఏ మనోహర్, ఏఎన్ఎం సిహెచ్ .గార్లెట్ మరియు ఆశ కార్యకర్తలు సరళ, ఆదిలక్ష్మి, శాంతకుమారి పాల్గొన్నారు

# దొర్నిపాడు మండల కేంద్రంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది



**ఉదయం న్యూస్ దొర్నిపాడు**

దొర్నిపాడుకు చెందిన వీరారెడ్డి అనే వ్యక్తి తన అల్లుడు అంతపు రాజారెడ్డి కంపెనీ వెల్త్ అండ్ హెల్త్ ఫైనాన్సు సొల్యూషన్స్, హైదరాబాదు కంపెనీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఒక్కొక్కరి వద్దనుండి రెండున్నర లక్షల నుండి మూడున్నర లక్షల వరకు వసూలు చేశాడు. అందుకుగాను వీరారెడ్డి అనే వ్యక్తి డబ్బులు కట్టిన ఒక్కొక్కరి వద్ద పదివేల రూపాయలు కమిషన్ తీసుకొని డబ్బులు కట్టిన బాధితులకు మొహం చాటేసాడు. ఈ విషయం తెలుసుకున్న బాధితులు దొర్నిపాడు రోడ్డుపై బైఠాయించి వీరారెడ్డి ఎక్కడ ఉన్నాడో తమకు అప్పగించాలంటూ నిరసనలు వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని బాధితులకు న్యాయం చేస్తామని ఎంత చెప్పినా వినకుండా వీరారెడ్డి పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేయాలని లేకపోతే పురుగుల మందు తాగి చనిపోతామంటూ మందుల డబ్బాలతో బాధితులు నిరసన వ్యక్తం చేసారు.బాధితులు టెంట్లు వేసి రోడ్డుపై ధర్నాకు దిగడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడీ ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురయ్యారు..

# రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**




శిరివెళ్ళ :-మండల పరిధిలోని ఎర్రగుంట్ల జిటిఆర్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపు నందు చదువుతున్న కే మోక్షజ్ఞ చౌదరి అండర్-19 బేస్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి, ఉమ్మడి జిల్లా కర్నూలులో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థి తన క్రీడా నైపుణ్యంతో ముందంజలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం గర్వకారణంగా ఉంది, ఇలాంటి ప్రతిభావంతులు క్రీడారంగంలో ముందుకు రావడం ఎంతో ఆనందదాయకం, క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేస్తాయి, ఈ విద్యార్థి రాష్ట్రస్థాయిలోనూ విజయం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాంఈ సందర్భంగా విద్యార్థి కే.మోక్షజ్ఞ చౌదరిని కళాశాల ప్రిన్సిపల్ డి. శ్రీనివాసులు, లెక్చరర్లు అంజయ్య చౌదరి, గోవిందస్వామి నాయక్,పి.బాలచంద్రుడు, బాలరాజు, విక్టర్ తదితరులు అభినందించారు

# మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి మండలం అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో అక్టోబర్ 15 వ తేదీను పురస్కరించుకుని డాక్టర్ %ూ ్రా జీ% అబ్దుల్ కలాం జయంతి వేడుకలను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కలాం గారి చిత్ర పటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. భారత దేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చిన ఘనత సాధించిన వ్యక్తిగా, ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు, పరిశోధకులకు నిరంతరం ఉత్తేజకరమైన సూచనలు ఇస్తూ మార్గదర్శకంగాను, ప్రయోగాత్మకంగా, దేశ భవిష్యత్తు కోసం నిత్యం కలలు కంటూ ఆ కలలను సాకారం చేసేందుకు నిరంతరం కృషి చేయాలని జీవితం ఒక పాఠశాల, ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థులే అని చాటి చెప్పిన మహనీయుడు అబ్దుల్ కలాం గారికి భావి పౌరుల పైన ప్రేమకు చిహ్నంగా ప్రతి ఏటా అక్టోబర్ 15 న ఆయన జయంతి సందర్భంగా విద్యార్థుల దినోత్సవంగా కూడా నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులు పేర్కొనడం జరిగింది.

# కెఎన్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, అక్టోబర్ 15 :**




పల్నాడు జిల్లా పిడుగురాళ్ల (కొండమోడు) కె.ఎన్.ఆర్ విద్యా సంస్థలు నందు భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహారావు, బాడిస మస్తాన్ రావు అధ్యాపకులు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల కృతలను చేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సామాన్య కుటుంబం నుంచి, దేశం గర్వించదగిన శాస్త్రవేత్తగా ఎదిగారు అని అన్నారు. 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా అబ్దుల్ కలాం కీర్తి గడించారు అని అన్నారు. రాష్ట్రపతి పదవికే వన్నె తీసుకువచ్చిన అబ్దుల్ కలాం తన ప్రసంగాలతో యువతలో స్ఫూర్తి నింపారు అని అన్నారు. అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఎందరికో ఆదర్శంగా నిలిచిన అబ్దుల్ కలాం ని యువత ఆదర్శంగా తీసుకొని కలలు కనండి కలలు సహకారం చేసుకొనుటకు యువత ఆదర్శవంతంగా ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సాధినేని నరసింహారావు, జె. వీరాంజనేయులు, షేక్ రజియా, టి గోపికృష్ణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మోదీ సభను విజయవంతం చేయాలి: బిజెపి మండల నాయకులు గురురాజు దేశాయ్...

**నందవరం (ఉదయం న్యూస్)**



మండల పరిధిలో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి దాదాపుగా 5 వేల మంది బిజెపి కార్యకర్తలను తరలింపు.కర్నూలులో అక్టోబర్ 16వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని నందవరం బీజేపీ నాయకులు గురురాజు దేశాయ్ ప్రజలకు పిలుపునిచ్చారు.బుధవారం నందవరం బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిచ్చాయని,ఇవి మోదీ ఆలోచనలకు ప్రతిబింబమని కొనియాడారు ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం జీఎస్టీ సవరణలు తీసుకొచ్చిందని గుర్తు చేశారు.రాష్ట్ర అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.మోదీ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నందవరం మండలం నుంచి సుమారు 5 వేల మంది కార్యకర్తలు,ప్రజలు ఈ సభకు తరలివెళ్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ సభకు పెద్ద ఎత్తున హాజరై ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని గురురాజు దేశాయ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడు, బిజెపి వాల్మికి నాయకులు తోట పాండు, బిజెపి నాయకులు కె శివ, డానియల్, మైనారిటి నాయకులు సుభాన్, కాసిం, గని, నాగలదిన్నె బిజెపి నాయకులు దస్తగిరి, %బాజ% కాలనీ స్కూలు చైర్మన్ పి శివ, నందవరం బిజెపి నాయకులు టీవి మెకానిక్ శ్రీనివాసులు, సోషల్ మీడియ దండు వీరేష్,సిద్దార్థ్ పాల్గొన్నారు

# బస్సులు నడప వద్దు షాపులు తెరవ వద్దు:

**బంద్?కు సహకరించాలని బీసీ జేఏసీ పిలుపు.!**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్?ను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ జేఏసీ పిలుపునిచ్చింది.
బస్సులు నడప వద్దు విద్యాసంస్థలు తెరవవద్దు వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ చేయాలని కోరింది. గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద బంద్?కు సంబంధించిన వాల్ పోస్టర్?ను జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య , వైస్ చైర్మన్ వీజీఆర్ నారగొని, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ , కో చైర్మన్ రాజారామ్ యాదవ్ కలిసి ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ బంద్ తో బీసీల సెగ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసేలా బీసీలు కదిలిరావలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ యాజమాన్యంతో పాటు, విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించాలని కోరారు.
బంద్ కు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీ నాయకులను కలుస్తాము అన్నారు. మద్దతు ఇవ్వని పార్టీలకు బీసీల ఓట్లు అడిగే హక్కు లేదుఅన్నారు. జాతీయ
బీసీ సంక్షేమ సంఘం
స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు, జేఏసీ నాయకులు గుజ్జ కృష్ణ , గుజ్జ సత్యం, కుందారపు గణేష్ చారి, కుల్కచర్ల శ్రీనివాస్, వేముల రామకృష్ణ , నీల వెంకటేశ్, శ్యామ్ కుర్మ , విజయ్, లింగం గౌడ్, జిల్లపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు వ్యతిరేకంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు.

**ఉదయం న్యూస్ వనపర్తి**




మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా ఆర్డీఎస్ అధ్యక్షులు చిన్నమ్మ ఈరోజు అనగా తేదీ 14 10 2025 రోజున వనపర్తి జిల్లాలోని లోని గవర్నమెంట్ బాలికల ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ తో బోర్డులను రిలీజ్ చేసి దేవాలయం దగ్గర బాలయోహాలకు వ్యతిరేకంగా బోర్డును పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ ప్రెసిడెంట్ చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలికకు 21 సంవత్సరాలలోపు మగ వ్యక్తికి వివాహము జరిపిన ఎడల రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడును బాల్య వివాహాలు జరుగుతున్నాయని మీకు తెలిసిన యెడల వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డయల్ 100 కి సమాచారం తెలుపగలరు అని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో గుడిలలో మసీదులలో చర్చిలలో బాల వివాహాలకు వ్యతిరేకంగా బోర్డులు పెట్టడం జరిగింది వీటివల్ల ప్రజలు నిత్యం ఈ బోర్డులను చూడడం వలన వారికి బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలు మరియు శిక్ష చట్టాలు తెలుస్తాయి క్రమంగా బాల్య వివాహాలు తగ్గుముఖం పడతాయి అదేవిధంగా గ్రామ ప్రజలతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది వనపర్తి లోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ ఐఎల్ పి స్టాఫ్ కల్పన ఏ టు జె సోషల్ మొబిలైజర్ కన్నన్ కుమార్ హెచ్ఎం ఉమాదేవి ఉపాధ్యాయులు నూర్జన్ శారద గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది



## ఈ నెల 18న గ్రూప్-2 అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రూప్-2 ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 18న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో జరుగనుంది. మొత్తం 782 మంది గ్రూప్-2 అభ్యర్థులు ఈ సందర్భంగా నియామక పత్రాలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమం సజావుగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. అయితే, సర్టిఫికెట్ల పరిశీలనను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే రెవెన్యూ, హోమ్, జీఏడీ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## మన ఆరోగ్యం మన చేతులలోనే

**రాతన ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ హ్యాండ్ వాష్ దినోత్సవ కార్యక్రమం. తుగ్గలి ఎంపీడీవో విశ్వ మోహన్.**

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



మన చేతులలోనే మన ఆరోగ్యం ఉంటుందని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ అన్నారు.బుధవారం రాతన గ్రామ సమీపంలోనే బాలికల గిరిజన ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ హ్యాండ్ వాష్ దినోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్ వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి, మరియు ప్రజల ప్రాణాలను రక్షించడానికి సబ్బుతో చేతులు కడుక్కోవడం యొక్క ప్రాముఖ్యత గురించి బాలికలకు అవగాహన కల్పించారు.విద్యార్థినిలు భోజనం చేసే సమయంలో తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. దీంతో ముందు జాగ్రత్తగా వ్యాధులు నివారించ బడతాయన్నారు.ముఖ్యంగా చిన్న పిల్లలలో అనవసరమైన మరణాలను తగ్గించవచ్చు అన్నారు. 2008లో మొదటిసారిగా ప్రపంచ హ్యాండ్ వాష్ రోజును జరుపుకున్నామన్నారు.అనంతరం ఎం.ఎల్.హెచ్.పి శివ పార్వతి, ఎం.పి.హెచ్.ఎ శ్రీదేవి లు విద్యార్థినీలు చేతులు ను ఎలా పరిశుభ్రంగా చేసుకోవాలనే విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ,పాఠశాల ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## కురుకుంద గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన బ్రాహ్మణకొట్కూరు హాజీ కరీం బీఈడీ కాలేజ్ ప్రిన్సిపాల్- ఎస్.మౌలాలి

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఆత్మకూరు మండలంలోని, కురుకుంద గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బ్రాహ్మణ కొట్కూర్ లోని హాజీ కరీం బీఈడీ కాలేజ్ ప్రిన్సిపాల్- ఎస్.మౌలాలి, క్రీడాకారులకు 20 జతల క్రీడా దుస్తులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం వెంకటస్వామి ద్వారా, పిడి-బి.మురళి నాయక్, స్టూడెంట్ ఎస్.మౌలాలి కావడం గమనార్హం అన్నారు. మౌలాలి మాట్లాడుతూ విద్యార్థుల క్రీడా స్ఫూర్తితో మంచి క్రీడాకారులుగా తయారై, రోజు సాధన చేస్తూ జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.పాఠశాల హెచ్ఎం- వెంకటస్వామి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని అన్నారు. భవిష్యత్తులో కురుకుంద గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం- బి.వెంకటస్వామి, వ్యాయామ ఉపాధ్యాయుడు బి.మురళి నాయక్, పీడీ- కురుకుంద, పాఠశాల ఉపాధ్యాయ బృందం జవహర్ నాయక్, రవి, లింగస్వామి, రవి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న తెలంగాణ రాష్ట్రం బంద్?

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈనెల అక్టోబర్ 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బందును విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ.. బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం బందుకు పిలుపునిచ్చామని తెలిపారు. రాష్ట్రంలోని రెండున్నర కోట్ల బీసీలు అందరూ బందుకు సహకరించాలని మన భవిష్యత్ తరాల కోసమే ఈ బంద్ అని తెలిపారు. మనకు జరుగుతున్న విద్య, ఉద్యోగ,రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో సమాన వాటా కోసం భవిష్యత్తులో ఉవ్వెత్తున ఉద్యమం జరుగుతుందని.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని ఖండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు...

**కొలిమిగుండ్ల అక్టోబర్ 15 (ఉదయం న్యూస్)**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలో బుధవారం నాడు ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు టి నాగాంజనేయ, గోపాల్ గారి దస్తగిరి మాట్లాడుతూ సుప్రీంకోర్టు జస్టిస్ బి.ఆర్ గవాయిపై జరిగిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన రాజేష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. సుప్రీంకోర్టు జడ్జి దళితుడు కావడం వల్లే అతనిపై దాడి చేశారని వారు అన్నారు. దేశంలో దళితులకు రక్షణ లేకపోవడం అన్యాయమని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 23 నుండి పాఠశాలలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు

**5 నుంచి 15 సం.ల వయసు వారు బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరి.తుగ్గలి తహసిల్దార్ రవి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



గ్రామ,వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 30 వరకు రాష్ట్రంలోని పాఠశాలలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తుగ్గలి మండల తహసిల్దార్ రవి తెలియజేశారు.ఈ మేరకు గ్రామ,వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ మంగళవారం కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు.5 నుండి 15 సంవత్సరాల మధ్య వయసు గల 8,88,923 మందితో పాటు 15 ఏళ్ల పైబడిన వారు మరో 7.6 లక్షల మంది తప్పనిసరిగా తమ ఆధార్ బయోమెట్రిక్ వివరాలను అప్డేట్ చేసుకోవాల్సి ఉందన్నారు.అటువంటి వారి కోసం పాఠశాలలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ రవి తెలియజేశారు.కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

## అబ్దుల్ కలాం కు ఘన నివాళులర్పించిన బొల్లా



**వినుకొండ, ఉదయం న్యూస్, అక్టోబర్ 15 :**

మాజీ రాష్ట్రపతి, భారత రత్న, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా వినుకొండ పట్టణం లోని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం నందు అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కలాం చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బొల్లా బ్రహ్మనాయుడు తో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## మిస్సైల్ మాన్ భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన సేవలను మననం చేసుకున్నారు.

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో )లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ గా పనిచేసిన ఆయన భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచారని గుర్తు చేశారు.1998లో భారతదేశ పోఖ్రాన్-%××% అణు పరీక్షలలో సాంకేతికత పరంగా కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు.2015 జూలై 27 న, షిల్లాంగ్లోని ఇండియన్. ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (IIM) లో. ఉపన్యసిస్తున్న సమయంలో కలాం గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన గుర్తుకు చేసుకున్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్ , పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక టిఆర్ఎస్ పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం ప్రారంభించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**




హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం లో భాగంగా ఈరోజు ఉదయం రెహ్మత్ నగర్ లోని ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కి మద్దతుగా ప్రచారం ప్రారంభించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



అండర్ 14.అండర్ 17 బాల, బాలికలకు నిర్వహించే ఖోఖో ,కబాడీ, వాలీబాల్ చెస్ అథ్లెటిక్స్ క్రీడలను బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి . ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు అనంతరం ఒలంపిక్ జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 15 మండలాల నుంచి క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలవాలని ఎమ్మెల్యే సూచించారు.ఆటల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి చెందిన విద్యార్థులు మరోసారి ప్రయత్నం చేసి విజయం సాధించేందుకు పట్టుదలతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు.మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇదే గ్రౌండ్లో తన ఆటపాటలు ఆడారని అలాంటి ఈ క్రీడా ప్రాంగణాన్ని నేడు ఎంతో అత్యాధునిక క్రీడా ప్రాంగణంగా తీర్చిదిద్దేందుకు తాను 50 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అదేవిధంగా ఇదే ఆవరణలో 15 కోట్ల రూపాయలతో జిమ్ము స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసినట్టు ఆయన పేర్కొన్నారు.శ్రీనివాసపురం శివారు 55వ సర్వే నెంబర్లు క్రీడా పాఠశాల నిర్మించుకునేందుకు సైతం ఎమ్మెల్యేగా నేను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్గా శివసేన రెడ్డి, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రిగా వాకిటి శ్రీహరి అభ్యర్థుల మేరకు క్రీడా పాఠశాల మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తిలో క్రికెట్ మైదాన నిర్మాణానికి సైతం అనుమతులు ఉన్నాయని త్వరలోనే వాటి పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.




Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer’s, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,